Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, ఆగస్టు 12, 2026 | సంపుటి - 20 | సంచిక 315 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# ఆంక్షల వ్యసనంలో అమెరికా

## దౌత్య మార్గంలో విఫలంతో ఆంక్షల కొరడా

## ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి

టెహ్రాన్ : తమ దేశంపై ఆంక్షలు విధించడం అమెరికాకు వ్యసనంగా మారిందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి విమర్శించారు. ఆంక్షలతో ఇరాన్‌ను 'ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం' అని అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ చెప్పడంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దౌత్య మార్గంలో లక్ష్యాలను సాధించలేనప్పుడల్లా అమెరికా ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు.

2

# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

## పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి

## మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ :

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

తరువాయి 2లో

# విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

## 132కు చేరిన మృతుల సంఖ్య

## శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు

## సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ : కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకం పం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తు న్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది.

2లో

# ఎయిడ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

## నేడు హైదరాబాద్‌లో అవగాహనా ర్యాలీ

## వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

హైదరాబాద్ : ఎయిడ్స్ రహిత తెలంగాణ తమ లక్ష్యమని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణెళి లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు.

తరువాయి 2లో

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

## త్వరలోనే బండారం బయటపెడతాం

## సీఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు : కెటిఆర్

హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానుల వుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు.సీఎం సోదరులు చిన్న చిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు.

తరువాయి 2లో

# యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

## కమ్యూనిస్టులు అబద్దాల ప్రచారం తగదన్న నిర్మల

న్యూఢిల్లీ : రూపే, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యూన్గిడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ల ద్వారా జరిపే లావాదేవీలకు ఛార్జీలు వసూలు చేస్తారన్న అనుమానాలపై ఆర్థిక శాఖ మంత్రి

2లో

# చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

## అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు లేదు

## గతంలో అమల్లో ఉన్న మార్గదర్శకాల మేరకు కొత్త పింఛన్లు

## ఆగస్టు 31 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ : అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. కొత్త పింఛన్ల కోసం అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు చేయలేదు.

తరువాయి 2లో

# నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

## చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం

## యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి

## నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి

## సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్

## ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# సూపర్ ఎల్‌నినో ప్రభావంపై క్షేత్రస్థాయి పరిశీలన

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

అనంతపురం,ఆగస్ట్11 : సూపర్ ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి పాలడుగు సత్యనారాయణతో పాటు శాస్త్రవేత్తల బృందం అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. దేశవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఏ మేరకు ఇబ్బందులు కలిగిస్తుందో పరిశీలనకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనేక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలు రైతు సేవా కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

## 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ

## ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలి

## అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి : సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై జిల్లా, నియోజక వర్గం, మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు.

2లో

# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## ఆంక్షల వ్యసనంలో అమెరికా

అవి ఫలించకపోతే మరింత తీవ్రత పెంచుతోందని పేర్కొన్నారు. ఇది ఒక అలవాటుగా, చివరకు వ్యసనంగా మారిందని ఎక్స్ వేదికగా ఆయన మండిపడ్డారు. ఆంక్షలతో ఇరాన్‌ను లొంగదీసు కోవడం సాధ్యం కాదని బఘాయి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా ఇలాంటి ఆంక్షలను ఎదుర్కొంటూనే ఉన్నామన్నారు. అమెరికా నేతలు ఈ చెడు అలవాటును కొనసాగిస్తే.. సంక్షోభం నుంచి గౌరవప్రదంగా బయటపడే అవకాశాలను వారే దెబ్బతీసుకుంటారని హెచ్చరించారు. మరోవైపు ఇరాన్ ప్రభుత్వం డిజిటల్ ఆస్తులు, రహస్య బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లపై ఆధారపడుతోందని స్కాట్ బెసెంట్ ఆరోపించారు. వారి అక్రమ ఆర్థిక నెట్‌వర్క్‌లను గుర్తించి ధ్వంసం చేస్తామని తెలిపారు. ఇరాన్ సైన్యంలో కీలక నియామకాలు జరిగాయి. సుప్రీం నేత మొజ్తబా ఖమేనీ ఈ మార్పులు చేశారు. మేజర్ జనరల్ అలీ అబ్దొల్లాహీని సాయుధ దళాల చీఫ్‌గా, కియుమర్స్ హైదారిని డిప్యూటీగా నియమించారు. అలాగే ఐఆర్‌జీసీ కమాండర్‌గా మేజర్ జనరల్ అహ్మద్ వాహిదీ, డిప్యూటీగా మొస్తఫా ఇజాదీ బాధ్యతలు చేపట్టారు. మొజ్తబా సుప్రీం నేతగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సైన్యంలో చేసిన తొలి కీలక నియామకాలు ఇవే కావడం గమనార్హం.

## రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి చైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్‌ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్‌ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

## యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు ఇలాంటివి ప్రచారం చేయడంలో ముందుంటారని ఎద్దేవా చేశారు. వీటిని ఉపయోగించే వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరని పేర్కొన్నారు. కొన్ని రకాల లావాదేవీలకు మాత్రర భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దీనిని ఇంకా ఖరారు చేయలేదని, తరువాత నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ఛార్జీలు వసూలు చేసేందుకు వీలు కలిగేంచేలా చట్టాన్ని సవరించామే తప్ప, వినియోగదారుల నుంచి ఇప్పటికిప్పుడు వసూలు చేయడానికి కాదని చెప్పారు. ఏ వస్తువుపై ఎండీఆర్ వసూలు చేయాలి, ఎంత ధరకు పరిమితం చేయాలన్న దాన్ని తరువాత నిర్ణయిస్తామని తెలిపారు. యూపీఐ విధానాన్ని 2016లో ప్రారంభించగా, అప్పటి నుంచి ఉచితంగా సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. అది కొనసాగుతుందని తెలిపారు. చిరు వ్యాపారులపై భారం పడబోదన్నారు. అమెరికా ఒత్తిడి మేరకే యూపీఐ చెల్లింపులపై రుసుములు వసూలు చేయాలని నిర్ణయించారని సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ 'కమ్యూనిస్టులే అంత... వాస్తవాలు చెప్పరు. ఆపై వక్రీకరణలు' అని వ్యాఖ్యానించారు. సమాధానం వినే ధైర్యం లేని పిరికిపందలని విమర్శించారు.

## దివంగత ప్రధాని మన్మోహన్ ప్రభావశీలి

### కోల్‌స్కామ్‌లో క్లీన్‌చిట్‌పై సోనియా కీలక వ్యాఖ్యలు

### మోడీ ఇకనైనా తనను తాను క్షమించుకోవాలంటూ చురక

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : కోల్ స్కామ్ కేసులో దివంగత నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సుప్రీం కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని సింగ్‌ను అత్యంత ప్రభావశీలమైన ప్రధానిగా, మృదుస్వభావిగా చరిత్ర ఎప్పటికీ గుర్తుంచు కుంటుందని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వంతో పోలిస్తే ఆయన తన నైతికత, జవాబుదారితనంతో పూర్తి భిన్నమైన వ్యక్తిగా కనిపిస్తారని అన్నారు. ఈ తీర్పుతో భారత రాజకీయంలో ఒక విషాదకర ఘట్టానికి ముగింపు పడిందని వ్యాఖ్యానించారు. నీతినిజాయతీ కలిగిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నానికి ఫుల్ స్టాప్ పడిందని వ్యాఖ్యానించారు. 'దివంగత నేత మన్మోహన్ సింగ్‌కు వ్యతిరేకంగా ఒక లాబీ పూర్తిసన్నద్ధతతో, సమన్వయంతో పనిచేసింది. అధికార గణం మొదలు న్యాయవ్యవస్థకు చెందిన వారు, పౌర సమాజం, ఆర్‌ఎస్‌ఎస్ బీజేపీ అందరూ ఉన్నారు. నాటి ఆరోపణలన్నీ బోగస్ అని నేడు రుజువైంది. డా. మన్మోహన్ సింగ్ నిర్దోషి అన్న విషయం స్పష్టంగా తేలింది' అని ఓ జాతీయ వార్త పత్రికలోని వ్యాసంలో సోనియా గాంధీ రాసుకొచ్చారు. ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు ఈడీ, సీబీఐ వంటి సంస్థలను మోదీ ప్రభుత్వం దుర్వినియోగపరిచిందని కూడా ఎంపీ సోనియా గాంధీ ఆరోపించారు. 'వాటి లక్ష్యం ప్రత్యర్థులపై ఒత్తిడి తేవడమే. కొందరి గొంతు నొక్కారు. మరికొందరిని బీజేపీలో కలిపేసుకున్నారు. మరికొన్ని అసాధారణ సందర్భాల్లో కొందరికి మంత్రి పదువులు కూడా దక్కాయి' అని సోనియా గాంధీ విమర్శించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రధాని మోదీ చేసిన కామెంట్స్ దేశ పార్లమెంటు చరిత్రలో అత్యంత దిగజారిన క్షణంగా నిలిచిపోతాయని అన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులను క్షమిస్తున్న ప్రధాని మోదీ ఈ విషయంలో తనని తాను క్షమించుకోవాలని చురకలంటించారు.

## కేరళ ఇకనుంచి కేరళంగా మార్పు

### లోక్‌సభలో మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే బిల్లును సభలో ప్రవేశపెట్టి మూజువాణి ఓటుతో ఆమోదించారు. రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని కోరుతూ కేరళ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. అయితే, బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ బిల్లుపై పక్రియను కొనసాగించిన సభ.. చివరకు మూజువాణి ఓటుతో ఆమోదించింది. తదుపరి పక్రియలో భాగంగా బిల్లును రాజ్యసభకు పంపనున్నారు. రాష్ట్ర అధికారిక పేరును మలయాళంలో 'కేరళం'గా ఉపయోగిస్తున్న నేపథ్యంలో అదే పేరును రాజ్యాంగపరంగానూ అమలు చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకొచ్చిన సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది. కాగా, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీస్ చర్యలకు గాను పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి.

## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది. ఎల్ సాల్వడార్, మెక్సికోతోపాటు అమెరికా కూడా అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది.

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

హైదరాబాద్ : నిషేధిత ఆస్తుల పిఓబి / 22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రార్లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. 22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లకు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సమీక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు. సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు. ఏ చిన్న తప్పుచేసినా క్షమించేదిలేదు, కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే జిల్లా సబ్ రిజిస్ట్రార్లు కలెక్టర్ దృష్టికిగాని ఐజీ దృష్టికి గాని తీసుకురావాలి. పిఓబీ జాబితాలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను గుడ్డిగా తిరస్కరించకుండా మూడు రోజుల సమయం తీసుకొని ఎందుకు తిరస్కరించవలసి వస్తుందన్న వివరాలను తెలియజేయాలి. పిఓబీకి సంబంధించి వచ్చిన ప్రతి దరఖాస్తును ఇకనుండి తహశీల్దార్‌కు పంపకుండా నేరుగా కలెక్టర్‌కే పంపించాలి. కలెక్టర్ నుండి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నుండి కలెక్టర్ మధ్యనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి, గతంలో నాన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్, పీఓబీ జాబితాలు వేర్వేరుగా ఉండేవి. వీటిని సమీకృతం చేయడం వలన సబ్ రిజిస్ట్రార్ పరిశీలనలో కొన్ని ఆస్తులు, నిషేధిత జాబితాలో ఉన్నట్లు కనిపిస్తున్నందున మొత్తం రిజిస్ట్రేషన్ ఆపుతున్నారని ఫిర్యాదుల వస్తున్నాయి. తాజాగా అప్‌లోడ్ చేస్తున్న సమాచారంతో సరిపోల్చుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ లతో సమావేశం నిర్వహించి ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి తెలియజేసి తక్షణం అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ ఐ.జి. ని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంత్, ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ లు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

నివేదిక ప్రకారం.. 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం, వాస్తవ వృద్ధిరేటులో 9.9 శాతంతో గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. రంగాల వారీగా వ్యవసాయంలో 13.5 శాతం, పారిశ్రామికంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. సాంకేతికత అనుసంధానంతో జీఎస్టీ వసూళ్లు 21శాతం పెరిగి రూ.13,282 కోట్లకు, సాధారణ ఎగుమతులు రూ.16,322 కోట్లకు చేరాయి. వీటితో పాటు ఎస్‌టీపీఐ ఎగుమతులు 32.2శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం మేర పెరగ్గా, రూ.2.88 లక్షల కోట్ల మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల గ్రౌండింగ్‌లో 75.4 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది. ఎల్‌నినో సంక్షోభంలోనూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సానుకూల వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా జీఎస్టీ పన్ను వసూళ్లు.. 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023-24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025-26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశిరచిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసు

### యాక్సిడెంట్ చేసిన నలుగురి అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్11 : హైదర్ షాకోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో నలుగురిని అరెస్ట్ చేశామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణమైన కారు ఓనర్ శంషాబాద్‌కు చెందిన క్రాంతి గౌడ్‌గా గుర్తించినట్లు తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. హైదర్ షా కోటలోని తన అత్తగారింటికి బోనాల పండుగ సందర్భంగా అతడు వచ్చారని చెప్పారు. తన బావమరిది వికాస్ గౌడ్‌తో కలిసి పార్టీ చేసుకున్నారని అన్నారు. అనంతరం తెల్లవారుజామున టిఫిన్ చేద్దామని లంగర్ హౌస్ వైపు వారంతా కారులో అతి వేగంగా బయలుదేరారని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే రిటైర్డ్ ఆర్మీ జవాన్ రవీందర్‌తోపాటు బైక్‌ను కారుతో ఢీకొట్టారని తెలిపారు. అయితే రవీందర్ అక్కడికక్కడే మరణించగా.. బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు. ఈ కేసులో పట్టుబడిన నలుగురికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశామన్నారు. వీరంతా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే వీరికి డ్రగ్స్ పరీక్షలు కూడా నిర్వహించగా.. నెగిటివ్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన వీరిపై 204 పార్ట్ 4 ఐపీసీతోపాటు మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయొద్దని ప్రజలకు నార్సింగ్ ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం తెల్లవారుజామున హైదర్ షాకోట్ ఎస్ఎంపీ స్కూల్ సమీపంలో మహేంద్ర ఎస్‌యూవీ 350 కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన వెళ్తున్న పాదచారులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రవీందర్ గాలిలోకి ఎగిరిపడి అక్కడికక్కడే మరణించారు. అనంతరం బైక్ మీదకు కారు వెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత కారులో వారంతా పరారీ అవుదామనుకున్నారు. కానీ కారు ముందుకు కదల్లేదు. దీంతో కారు వదిలి వారంతా అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రవీంద్ర మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. కారు రాంగ్ రూట్‌లో రావడంతోపాటు వారంతా మద్యం తాగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

గత ప్రభుత్వాల హయాంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న ఎలిజిబిలిటీ క్రైటీరియానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రామాణికంగా తీసుకుంటోంది. 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారమే అర్హతను పరిశీలిస్తారు. ప్రజాపాలన వారోత్సవాలు, 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే అందిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. గతంలో దరఖాస్తు చేసి, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా ఇప్పటి వరకు దరఖాస్తు చేయని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత నిర్ధారణ కోసం సంబంధిత శాఖల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను పొందేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. వితంతువులకు భర్త మరణ ధ్రువపత్రం, ఒంటరి మహిళలకు సెపరేషన్ లేదా స్థానిక విచారణ నివేదిక, గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ, చేనేత కార్మికులకు చేనేత-జౌళి శాఖ ధ్రువీకరణ, ఫైలేరియా బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ ధ్రువీకరణ అవసరం. దరఖాస్తుల పరిశీలన అనంతరం నిర్దేశిత అధికారులు క్షేత్రస్థాయిలో అర్హతను తనిఖీ చేస్తారు. ఆ తర్వాత అర్హుల జాబితాను జిల్లా స్థాయికి పంపి, జిల్లా కలెక్టర్ ఆమోదంతో పింఛన్ మంజూరు పక్రియ పూర్తి చేస్తారు. ప్రతి అర్హుడికి చేయూత అందించాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సమాఖ్యలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా ప్రతి అర్హత కలిగిన వితంతువు, ఒంటరి మహిళకు దరఖాస్తు చేసుకోవడం, అవసరమైన ధ్రువపత్రాలు పొందడంలో సహకరించాలని సూచించారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరిస్తారు. దరఖాస్తులతో పాటు వివరాలను చేయూత పోర్టల్‌లో నమోదు చేసే పక్రియను కూడా వెంటనే చేపట్టనున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులైన వారికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పక్రియను వేగవంతం చేసింది.

## ఎయిడ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. హెచ్ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచ్ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించ కుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించ నున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. రేపు ఈ ర్యాలీని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్.. జెండా ఊపి ప్రారంభించనున్నారు. కాలేజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ర్యాలీలో పాల్గొననున్నారు.

## సూపర్ ఎల్‌నినో ప్రభావంపై క్షేత్రస్థాయి పరిశీలన

ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నాయని కేశవ్ చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ నుంచి క్షేత్రస్థాయి నివేదిక అందగానే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

## జార్ఖండ్ లాఠీఛార్జ్ సమర్థనీయమే

### పరిస్థితిని అదుపు చేసేందుకు తప్పదు

### సమర్థించుకున్న రాష్ట్ర పోలీస్ విభాగం

రాంచీ,ఆగస్ట్11 : రాంచీలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీకి అడ్డంకులు సృష్టించిన వారి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అయితే, అసెంబ్లీ వైపు పెద్ద సంఖ్యలో వస్తున్న విద్యార్థులను అదుపు చేసేందుకు పరిమితస్థాయిలో బలప్రయోగాన్ని రాష్ట్ర పోలీసు వర్గాలు సమర్థించుకున్నాయి. ర్యాలీ సందర్భంగా పోలీసులు వాటర్ క్యానన్, భాష్పవాయువును ప్రయోగించారు. లాఠీ చార్జ్ కూడా జరిగింది. రోడ్డు క్లియర్ చేయాలని పదే పదే అభ్యర్థించినా నిరసన కారులు పట్టించుకోలేదని పోలీసు వర్గాలు తెలిపాయి. కొందరు బ్యారికేడ్లను ధ్వంసం చేశారని, వాహనాలను అడ్డుకున్నారని ఆరోపించాయి. మరోవైపు, ఎలాంటి హెచ్చరికలు లేకుండానే పోలీసులు బలప్రయోగానికి దిగారని విద్యార్థులు ఆరోపించారు. లాఠీ చార్జ్ సందర్భంగా కనీసం 100 మందికిపైగా విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేశారని ఓ యువకుడు ఆరోపించారు. పరస్పర ఆరోపణల నేపథ్యంలో ర్యాలీకి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. అడ్డంకులు సృష్టించిన వారు ఎవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటి నిరసనల్లో 14 మంది పోలీసులకు గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఒకరికి తీవ్ర గాయమైందని అన్నారు. అయితే, పరిస్థితిని అదుపు చేసేందుకు వీలైనంత పరిమితిస్థాయిలోనే బలప్రయోగం చేశామని రాంచీ ఎస్ఎస్‌పీ రాకేశ్ రంజన్ చెప్పారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు

**అంతర్జాతీయ దృష్టి ఆకర్షించేలా సమ్మిట్**

**అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం**

హైదరాబాద్,ఆగస్ట్11 : తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా డిసెంబర్‌లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యాపార రంగంలోని వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఏడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గల్లంతైన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది

**నటుడు ప్రకాశ్ రాజ్ సెల్ఫీ వీడియో**

బెంగళూరు,ఆగస్ట్11 : బెంగళూర్‌లో గల్లంతైన 65 లక్షల ఓట్లలో తనది కూడా ఉందని నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో ఓ సెల్ఫీ వీడియోను పంచుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణపై మాట్లాడారు. సర్' తర్వాత బెంగళూరు నియోజకవర్గంలో తొలగించిన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది. ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తోంది. నేను ఈ నియోజకవర్గంలోనే పుట్టాను. ఇక్కడే నివసించాను. చదువంతా ఇక్కడే పూర్తయింది. నటన నేర్చుకుంది కూడా ఇక్కడే. అన్నిటికంటే ముఖ్యంగా.. నేను ఈ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా కూడా పోటీ చేశాను. అయినా నా ఓటును తొలగించారని ఆ వీడియోలో చెప్పారు. మళ్లీ ఓటర్ కార్డు పొందడానికి ఏ డాక్యుమెంట్లు అడుగుతారో అని వ్యంగ్యంగా అన్నారు. తాను అన్నిటికీ సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'మీకు ఓటు వేయని వారిని తొలగించే అధికారం మీకు ఉండొచ్చు. కానీ మిమ్మల్ని అధికారం నుంచి దింపకుండా మమ్మల్ని ఆపగలరా?' అని గేమ్ ఆన్ అంటూ ప్రశ్నించారు. ఇక ప్రకాశ్ రాజ్‌కు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో సహా నాలుగు రాష్ట్రాల్లో ఓటరు కార్డులు ఉన్నాయనే ఆరోపణలపై ఇటీవల బెంగళూరులో కేసు నమోదైంది. నోటీసులకు స్పందించకపోవడంతో ఆయనపై నాన్-బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేశారు. ఈ కేసులో జులైలో బెంగళూరు కోర్టు ముందు ప్రకాశ్ రాజ్ హాజరుకాగా.. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

# మండలస్థాయి ప్రజావాణి నిర్వహణ

**జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం**

హైదరాబాద్,ఆగస్ట్11 : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనుంది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్-4 ద్వారా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజావాణిపై ఎంపీడీవోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. ఆగస్టు 13వ తేదీన ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి శిక్షణ ఇవ్వనుంది. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోలు తప్పనిసరిగా ఈ శిక్షణకు హాజరు కావాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

**ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్**

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

**లోక్‌సభలో విపక్ష ఎంపిల ఆందోళన**

**సభను వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా**

**పార్లమెంట్ ఆవరణలో అధికార, విపక్ష ఎంపిల పరస్పర నినాదాలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. లోక్‌సభలో మంగళవారం మళ్లీ గందరగోళం చెలరేగింది. చర్చలో పాల్గొనాలని, సభను సజావుగా నడిపేలా సహకరించాలని విపక్ష సభ్యులకు పదేపదే స్పీకర్ ఓం బిర్లా విన్నవించారు. అయితే విపక్ష సభ్యులు పోడియంలోకి దూసుకుని వచ్చి తమ ఆందోళనలను కొనసాగించారు. మరోవైపు లోక్‌సభలో చర్చలు జరుగుతుండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించడంతో స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్థవంతమైన చర్చలు జరపాలని హితవు పలికారు. దీంతో స్పీకర్ తొలుత సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్షాల నినాదాల మధ్య సభ నేటికి వాయిదా పడింది. మంగళవారం పార్లమెంట్ ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. ఢిల్లీలో విద్యార్థుల నిరసనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆందోళనపై జరిగే చర్చకు హోం మంత్రి అమిత్ షా సమాధానమిస్తారని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వ సమాధానాన్ని శాంతియుతంగా వినవలసి ఉంటుందని రిజిజు అన్నారు. కాగా, జార్ఖండ్‌లో ఉద్యోగార్థులపై పోలీసుల చర్య, అయోధ్య రామమందిర విరాళాల అపహరణకు నిరసనగా అధికార, విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ఎన్డీయే, విపక్ష ఎంపీలు పోటాపోటీగా నినాదాలు చేశారు. జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలపై చర్చ నుంచి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోతున్నారని ఎన్డీయే ఎంపీలు ఆరోపించారు . ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా జవాబుదారీతనం వహించాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. కాగా, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సభను బుధవారానికి వాయిదా వేశారు. అధికార, విపక్షాల నిరసనలతో పార్లమెంట్ ప్రాంగణంలో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఇరువర్గాల పోటాపోటీ నిరసనలతో పార్లమెంట్ ఆవరణలో గందరగోళం నెలకొంది. వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి పార్లమెంట్‌లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సమావేశాలు తుదిదశకు చేరుకుంటుండటంతో.. అధికార విపక్షాల మధ్య రాజకీయ పంతం మరింత పెరిగింది. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యపై విపక్షాలు కోరినట్లుగా... హోంమంత్రి అమిత్‌షా సభలో సమాధానం ఇవ్వటానికి సిద్ధమని కేంద్రం సోమవారం ప్రకటించగా... ఊరికే ప్రసంగాలు కాదు... మేం అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మెలిక పెట్టారు.

# అమిత్ షా లోక్‌సభకు రాలేదు

**పిరికి వాడంటూ జైరామ్ రమేశ్ పోస్ట్**

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : విద్యార్థుల నిరసనలు, పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం సైతం లోక్‌సభకు అమిత్ షా రాలేదంటూ కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెట్టింది. గద్దించేవారే పిరికివారని ఆయన మరోసారి నిరూపించినట్లు పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. వాస్తవాలను పక్కనపెట్టేందుకు ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ.. కేంద్ర హోం మంత్రి ఈ రోజు కూడా లోక్‌సభకు హాజరు కాలేదు. 17 రోజులుగా లోక్‌సభ, రాజ్యసభలకు ఆయన గైర్హాజరు కావడం అనూహ్యం. ఆయన క్షేమంగానే ఉన్నారా? 1, 2 మధ్య అంతా సవ్యంగానే ఉందా?' అంటూ పరోక్షంగా ప్రధాని మోదీ, అమిత్ షాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విద్యార్థుల నిరసనలు, పోలీసు చర్యపై లోక్‌సభలో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఆ చర్చకు అమిత్ షా సమాధానమిస్తారని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఇప్పటివరకు లోక్‌సభ 17 రోజులపాటు జరగ్గా 11 బిల్లులను ఆమోదించింది. వాటిలో రెండింటిపైనే చర్చ జరిగింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్య మిగతా బిల్లులన్నీ చర్చ లేకుండానే ఆమోదం పొందాయి.

# రాహుల్ ఫోటోపై దుమారం

**గిరిరాజ్ పోస్ట్‌పై సర్వత్రా చర్చ**

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఓ మహిళ, చిన్నారితో కలిసి పడవలో ఉన్న రాహుల్ గాంధీ ఫొటోను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ఈ ఫొటో ఎక్కడ తీశారు? ఎప్పుడు తీశారు? రాహుల్‌తో ఉన్న మహిళ, చిన్నారి ఎవరు?' అంటూ ఆయన ప్రశ్నలు సంధించారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై బీజేపీ గతంలోనూ విమర్శలు చేసింది. జూన్ 22 నుంచి జులై 13 వరకు రాహుల్ చేపట్టిన విదేశీ పర్యటనపైనా బీజేపీ పలు ప్రశ్నలు లేవనెత్తింది. అయితే తాజాగా గిరిరాజ్ సింగ్ పంచుకున్న ఈ ఫొటో అదే పర్యటనకు సంబంధించినదా అనే విషయం స్పష్టంగా తెలియలేదు. కాగా, వైరల్ అవుతున్న ఈ ఫొటోపై రాజకీయ చర్చ మొదలైన తర్వాత కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. రాహుల్ గాంధీతో ఫొటోలో కనిపిస్తున్న మహిళ, బాలుడు రాహుల్ గాంధీ స్నేహితుడి భార్య, కుమారుడని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనతే తెలిపారు. కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లిన సమయంలో ఈ ఫొటో తీసినట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ స్నేహితుడు మాత్రం ఆ ఫొటోలో లేరని స్పష్టం చేశారు. ఇక, ఈ ఫొటో అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని లేక్ రే రాబర్ట్స్ వద్ద తీసినదని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సోషల్ మీడియా బాధ్యతలు నిర్వహిస్తున్న అవి దండియా తెలిపారు.

# ఇరాన్ నుంచి పొంచివున్న ముప్పు

**సైనిక విమానంలో ట్రంప్ రహస్య ప్రయాణం**

**'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనం**

వాషింగ్టన్,ఆగస్ట్11 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో టర్కీ పర్యటన ముగించుకుని తిరిగి వెళ్తున్నప్పుడు బ్రిటన్ కు అత్యంత రహస్యంగా ప్రయాణించినట్లు 'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల భయంతో ఆయన అందరూ భావించినట్లు ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కాకుండా మరో సైనిక విమానంలో రహస్యంగా ప్రయాణించారని ఆ కథనం పేర్కొన్నది. వివరాల్లోకి వెళ్తే.. టర్కీ రాజధాని అంకారాలో నాటో సదస్సు ముగిశాక ట్రంప్.. కెమెరాల ముందు పాత ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం ఎక్కారు. అయితే ఆ తర్వాత ఆయనను ఒక ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ట్రక్కు ద్వారా రహస్యంగా మరోచోట ఉన్న చిన్న సైనిక విమానం (ఎయిర్‌ఫోర్స్ సి-32ఏ) వద్దకు తరలించారు. ఆ విమానంలోనే ఆయన బ్రిటన్‌కు చేరుకున్నారని అమెరికా అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. ట్రంప్ ప్రయాణిస్తున్నట్లు అందరూ భావించిన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం కూడా కొన్ని నిమిషాల తేడాతో అక్కడికి చేరుకుంది. పాత జ్ఞాపకాల కోసం ఈ విమానంలో ప్రయాణిస్తున్నట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేసినప్పటికీ అసలు కారణం ఇరాన్ నుంచి పొంచి ఉన్న భద్రతా ముప్పేనని స్పష్టమవుతోంది. ఈ కథనంపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. 'అధ్యక్షుడిపై అమెరికా శత్రువులు కన్నేశారు. వారి నుంచి రక్షణ కల్పించడానికి మా వద్ద ఉన్న అన్ని మార్గాలను ఉపయోగిస్తాం' అని కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవ్ చుంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ రహస్య ప్రయాణంపై పెంటగన్ ఇంకా స్పందించలేదు.

## అమ్మవారికి మారుబోనం సమర్పించిన మంత్రి సురేఖ

**ఉజ్జయిని మహాకాళిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

హైదరాబాద్ : ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డైరక్టర్ హనుమంతరావు, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి, అర్చకులు మంత్రికి డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మారు బోనం సమర్పణ కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. బోనమెత్తిన మహిళలకు ఈ సందర్భంగా మంత్రి సురేఖ చీరె, సారె అందజేశారు. సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి మారుబోనం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అమ్మవారికి సమర్పించిన బియ్యంతో మారు బోనం చేయడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన ఆచారమని మంత్రి సురేఖ అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది ఆషాఢ బోనాల ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాట్లకు తోడు ప్రజల సహకారంతో ఈ ఏడాది బోనాలు వైభవోపేతంగా జరుగుతున్నాయన్నారు.

# నీట్‌ను రద్దు చేయండి

**తమిళనాడు అసెంబ్లీ తీర్మానం**

చెన్నై,ఆగస్ట్11 : వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్షను తొలినుంచీ తమిళనాడు వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో నీట్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఆరోగ్యశాఖ మంత్రి కె.అరుణ్‌రాజ్ మంగళవారం ఈ తీర్మానాన్ని తీసుకువచ్చారు. దీనికి ప్రధాన విపక్షాలైన డీఎంకే, ఏఐఏడీఎంకే మద్దతు తెలిపాయి. టీవీకేకు మిత్రపక్షాల నుంచి ఎలాగూ మద్దతు ఉంది. ఒక్క భాజపా మాత్రం సభ నుంచి వాకౌట్ చేసింది. తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా ఆరోగ్య మంత్రి అరుణ్‌రాజ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నీట్‌ను రద్దు చేయాలి. ఈ ప్రవేశ పరీక్షవల్ల విద్యార్థుల దృష్టి కోచింగ్ సెంటర్ల వైపు మళ్లింది. ఫీజులు భారీగా వసూలు చేసే కోచింగ్ సెంటర్లు పెరిగిపోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని, సామాజికంగా-ఆర్థికంగా వెనకబడిన విద్యార్థుల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాష్ట్రాల హక్కులకు ఈ పరీక్ష వ్యతిరేకం అనే విషయాన్ని తమిళనాడులోని ప్రతి ప్రభుత్వం వాదిస్తోన్న విషయాన్ని గుర్తుచేశారు. 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్య కోర్సుల్లో ప్రవేశం ఉండాలని విజయ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. గతంలో డీఎంకే ఇదే ప్రతిపాదన చేసిన సంగతి తెలిసిందే. నీట్ పేపర్ లీక్ అంశాన్ని కూడా తమిళనాడు ప్రభుత్వం తీర్మానంలో ప్రస్తావించింది. విద్యార్థుల ఆత్మహత్యలకు ఈ పరీక్ష ఒత్తిడి కారణమని పేర్కొంది. నీట్ రద్దుతోనే వాటికి ముగింపు వస్తుందని అభిప్రాయపడింది.

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

**ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు**

**1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం**

**2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు**

**ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్11 : తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్దిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్య దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. ఊాష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్దిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్దిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్దిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు. 2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్దిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్దిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్-టు-మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. మాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్దిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్దిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్దిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమం విస్తృతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 1.06 కోట్ల కార్డులు?3.43 కోట్ల లబ్దిదారులు?ఉచిత సన్నబియ్యం వంటి కీలక అంశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు షార్ట్ వీడియోలు, రీల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సంగారెడ్డి రాష్ట్రస్థాయి కార్యక్రమంతో పాటు 33 జిల్లాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలను క్రమశిక్షణతో, పారదర్శకంగా, నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# సంపాదకీయం

## ఎవరి కోసం వీరి ఆందోళనలు ?

పార్లమెంట్ సమావేశాలు ఆందోళనలో కొనసాగడం లేదు. విపక్షాలు వెల్‌లోకి దూసుకుని రావడం..ప్లకార్డులు ప్రదర్శించడం..వాయిదా పడడం షరామామూలుగా మారింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ ఆందోళనలతో ప్రజలను అవమానపరుస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించకుండా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్న చందంగా అమిత్ షా క్షమాపణలు చెప్పలని అనడమో లేదా, ప్రధాని క్షమాపణలు చెప్పాల్సిందేనన్న డిమాండ్‌తో ఆందోళన చేస్తున్నారు. మంగళవారం కూడా లోక్‌సభ ప్రారంభం కాగానే ఇదే తరహా డ్రామా నడిచింది. పార్లమెంట్‌కు ఎన్నికైనవారు తాము ప్రజలకు జవాబుదారీ అన్నది మరిచి పోతున్నారు. నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా విద్యార్థులు గత నెలలో చేపట్టిన చలో పార్లమెంటు ర్యాలీపై పోలీసుల బలప్రయోగంతో ఢిల్లీ రణరంగమైన ఉదంతాన్ని ఆసారా చేసుకుని అదేపనిగా పార్లమెంటులో గందరగోళం చేస్తున్నారు. సభ వాయిదా పడగానే బయటకు వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా మంగళవారం అధికార ఎన్‌డిఎ ఎంపిలు కూడా విపక్షాల తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. వారు కూడా విపక్షాల తీరుపై ప్లకార్డులు ప్రదర్శించారు. ఇలా పోటాపోటీగా సభలో చర్చలు సాగాలి. కానీ సభను స్తంభింపచేయడమే పనిగా పెట్టుకుంటే ప్రజలు ఏం కావాలి. జార్ఖండ్‌లో కూడా ఢిల్లీ జంతర్‌మంతర్ ఘటననే రిపీట్ అయ్యింది. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. జంతర్‌మంతర్ ఘటన మరువకముందే.. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో సోమవారం అలాంటి పరిణామం చోటుచేసుకుంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలను నిరసిస్తూ అసెంబ్లీని ముట్టడించేందుకు ఝార్ఖండ్ విద్యార్థులు, ఉద్యోగార్థులు చేపట్టిన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వారిని నిలువరించేందుకు పోలీసులు జల ఫిరంగులను ప్రయోగించారు. లాఠీఛార్జి కూడా చేశారు. దీంతో అనేక మంది గాయపడ్డారు. వారిలో పలువురు విద్యార్థినులూ ఉన్నారు. కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ఝార్ఖండ్ ముక్తిమోర్చా (జేఎంఎం) నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాల్లో అక్రమాలపై విద్యార్థులు, ఉద్యోగార్థులు 17 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. కానీ వారిని ఏనాడు రాహుల్, ప్రియాంకలు వెళ్లి పరామర్శించలేదు. ఇండియా కూటమి నేతలు ఎవ్వరూ జార్ఖండ్ గురించి మాట్లాడం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ రాంచీలో అసెంబ్లీని ముట్టడించేందుకు వారు సోమవారం వేలాదిగా తరలివచ్చారు. పటిష్ఠ భద్రతా ఏర్పాట్లను దాటుకుంటూ.. శాసనసభకు దాదాపు 200 మీటర్ల దూరం వరకు దూసుకొచ్చారు. వారిని నియంత్రించేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు, జలఫిరంగులు ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలకు వ్యతిరేకంగా 9 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జేఎల్‌కేఎం నేత దేవేంద్రనాథ్ మహతో.. అంబులెన్సులో ఉండి అసెంబ్లీ ముట్టడి ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ చిత్రపటాన్ని చేతిలో పట్టుకొని కనిపించారు. తమ గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో ప్రస్తుతం చర్చలు జరపబోమని మహతో స్పష్టం చేశారు. ర్యాలీ అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఉద్రిక్తతల కారణంగా అసెంబ్లీ మధ్యాహ్నమే వాయిదా పడింది. నిజంగానే సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో హేమంత్ సోరెన్ ప్రకటన చేయాలి. ప్రకటన చేసేలా ఇండియా కూటమి నేతలు రాయబారం నడపాలి. ఢిల్లీ జంతర్‌మంతర్ ఎలాగో ఇక్కడా అలాగే పోలీసులు వ్యవహరించారు. శాంతిభద్రతలు మాకేంటని వారు మిన్నకుంటే అసెంబ్లీ వైపు ఆందోళనకారులు దూసుకుని వచ్చేవారు. లాఠీఛార్జ్ చేయవద్దని లేదా చేయాలని పోలీసులకు ఎవ్వరూ చెప్పరు. తమ విధులను నిర్వహించే పోలీసులను తప్పు పట్టడానికి లేదు. ఇకపోతే ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలకు సంబంధించి.. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) మాజీ ఛైర్‌పర్సన్ ఎల్ ఖియాంగ్తేను రాష్ట్ర సీఐడీ సోమవారం అరెస్టు చేసింది. ఈయన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. జేపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా నిరుడు ఫిబ్రవరిలో నియమితులయ్యారు. గత నెల 22న ఆ పదవికి రాజీనామా చేశారు. జేపీఎస్సీలోని మొత్తం ముగ్గురు సభ్యులూ అజీతా భట్టాచార్య, ఎనీమా హన్స్‌దా, జమాల్ అహ్మద్ తమ పదవులకు ఆదివారమే రాజీనామా చేశారు. ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్సీ) సీజీఎల్ పరీక్షలో అవకతవకలకు సంబంధించి సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా రంగంలోకి దిగింది. ఈ వ్యవహారంలో నగదు అక్రమ చలామణి చట్టం (పీఎంఎల్ఏ) కింద దర్యాప్తు ప్రారంభించింది. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే డిమాండ్‌తో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ నివాసం ఎదుట భాజపా నేతలు సోమవారం ధర్నా చేశారు. ఢిల్లీలో ఆందోళనలను సమర్థించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ... ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనను ఎందుకు పట్టించుకోవటం లేదని భాజపా నిలదీసింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగానికి నిరసనగా మంగళవారం రాష్ట్ర బంద్ పాటించాలని పిలుపునిచ్చింది. మొత్తానికి ఢిల్లీ, రాంచీ ఆందోళనలను పట్టించుకోవాలి. యువత జీవితాలను దెబ్బతీస్తున్న లీక్ వీరులను ఉరితీయాలి. గల్ఫ్ దేశాల్లో ఉన్న ఉరితీత శిక్షలు మనదగ్గరా అమలు చేస్తే తప్ప వ్యవస్థ చక్కబడదు. ఇదంతా ఒక ఎత్తయితే సమస్యలను చర్చించాల్సిన పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి సభను నడవకుండా చేయడం ద్వారా విపక్షాలు ప్రజలను అవమానిస్తున్నాయి. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

# కేంద్రం కదిలితేనే తుమ్మిడిహట్టి సాకారం

గోదావరి జలాల వినియోగంపై తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న చర్చల్లో తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఒక కీలక అంశంగా మారింది. తెలంగాణలోని ఉత్తర ప్రాంతాలకు సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకోసం గోదావరి జలాలను సమర్థంగా వినియోగించు కోవాలంటే తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే బ్యారేజ్ ఎత్తు విషయంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న భిన్నాభిప్రాయాల కారణంగా ఈ ప్రాజెక్టు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేకపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సమస్యను కేవలం రెండు రాష్ట్రాల మధ్య వివాదంగా వదిలేయకుండా, కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా చొరవ తీసుకొని, తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది. దేశంలో అనేక అంతర్రాష్ట్ర జలవివాదాల్లో కేంద్రం మధ్యవర్తిత్వం వహించిన అనుభవం ఉన్న నేపథ్యంలో తుమ్మిడిహట్టి విషయంలో కూడా అదే విధమైన నాయకత్వం ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైంది. గోదావరి నది దేశంలో రెండవ అతిపెద్ద నది. ఈ నదీ జలాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావచ్చు. తెలంగాణలోని ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల వంటి జిల్లాలకు దీర్ఘకాలిక సాగునీటి భద్రత కల్పించే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉంది. అదే సమయంలో తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశ్రామికాభివృద్ధి, భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి అనేక ప్రయోజనాలు కూడా లభించగలవు. ప్రస్తుతం వివాదానికి ప్రధాన కారణం బ్యారేజ్ ఎత్తు. ఎత్తు పెరిగితే మహారాష్ట్రలో కొంత భూభాగం ముంపుకు గురయ్యే అవకాశం ఉందనే ఆందోళన అక్కడి ప్రభుత్వం వ్యక్తం చేస్తోంది. మరోవైపు ఎత్తు తక్కువగా ఉంటే తెలంగాణ ఆశించిన స్థాయిలో నీటిని నిల్వ చేసుకోలేదని వాదిస్తోంది. ఈ రెండు వాదనలూ ప్రజా ప్రయోజనాల కోణంలోనే ఉన్నాయి. అందుకే ఒక రాష్ట్రం గెలిచి, మరో రాష్ట్రం ఓడిపోయే విధంగా కాకుండా, రెండు రాష్ట్రాల ప్రయోజనాలను సమన్వయం చేసే పరిష్కారం అవసరం.ఇక్కడే కేంద్ర ప్రభుత్వ పాత్ర అత్యంత కీలకం. సాంకేతిక నిపుణులు, జలవనరుల శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు, రెండు రాష్ట్రాల అధికారులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి, తాజా సాంకేతిక అధ్యయనాల ఆధారంగా బ్యారేజ్‌కు అనువైన ఎత్తు ఎంత ఉండాలి, ముంపు ప్రాంతాల సమస్యలను ఎలా తగ్గించాలి, అవసరమైతే పునరావాస ప్యాకేజీలను ఎలా అమలు చేయాలి వంటి అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి. కేవలం సాంకేతిక పరిష్కారమే కాకుండా రాజకీయ సంకల్పం కూడా అవసరం. ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరిగితే అనేక అపోహలు తొలగిపోతాయి. కేంద్ర ప్రభుత్వం ఈ సమావేశానికి అధ్యక్షత వహించి, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించే వాతావరణాన్ని కల్పించాలి. దేశ సమాఖ్య వ్యవస్థలో సహకార సమాఖ్య స్ఫూర్తి ఇలాంటి సందర్భాల్లోనే ప్రతిఫలించాలి. వరదలపై తగని ఉదాసీనత తుమ్మిడిహట్టి అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా జాతీయ వనరుల వినియోగ కోణంలో చూడాల్సిన అవసరం ఉంది. గోదావరి జలాలు సముద్రంలో కలిసిపోవడం కంటే వ్యవసాయానికి, తాగునీటికి, పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తే దేశ ఆర్థికాభివృద్ధికి కూడా మేలు జరుగుతుంది. ప్రతి చుక్క నీటిని సమర్థంగా వినియోగించాలనే లక్ష్యంతో కేంద్రం ముందుకు రావాలి. ప్రాజెక్టు ఎత్తు పెంపు వల్ల ఒకవేళ ముంపు సమస్యలు తలెత్తితే వాటికి ఆధునిక ఇంజినీరింగ్ పరిష్కారాలు, బలమైన రక్షణ కట్టలు, సముచిత పునరావాసం, నష్టపరిహారం వంటి మార్గాలను అనుసరించవచ్చు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత సాధించడం నేటి సాంకేతిక పరిజ్ఞానంతో అసాధ్యమేమీ కాదు. రాష్ట్రాల మధ్య నమ్మకం పెరగాలంటే పారదర్శకత అత్యంత అవసరం. ప్రతి సాంకేతిక నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచడం, అన్ని వర్గాల అభిప్రాయాలను స్వీకరించడం, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, నిపుణులతో సంప్రదింపులు జరపడం వంటి చర్యలు తీసుకుంటే నిర్ణయంపై విశ్వాసం పెరుగుతుంది. ఇది భవిష్యత్తులో ఇతర అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారానికి కూడా ఆదర్శంగా నిలుస్తుంది. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ఒక ప్రాంతానికే పరిమితమైన అంశం కాదు. ఇది నీటి భద్రత, ఆహార భద్రత, గ్రామీణాభివృద్ధి, ఉపాధి, పారిశ్రామికీకరణ, ప్రాంతీయ సమతుల అభివృద్ధికి సంబంధించిన అంశం. కాబట్టి ఈ ప్రాజెక్టుపై తీసుకునే నిర్ణయం లక్షలాది మంది రైతుల భవిష్యత్తును ప్రభావితం చేయగలదు. అందువల్ల ఆలస్యం ఎంత ఎక్కువైతే అంతగా అభివృద్ధి అవకాశాలు వాయిదా పడతాయి. దేశంలో పెద్ద పెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టులు కేంద్రం చొరవతోనే విజయవంతమయ్యాయి. అదే స్ఫూర్తితో తుమ్మిడిహట్టి విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతమైన మధ్యవర్తిగా వ్యవహరించి, తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఒకే వేదికపైకి తీసుకురావాలి. పరస్పర అంగీకారంతో బ్యారేజ్ ఎత్తుపై నిర్ణయం తీసుకునేలా కృషి చేయాలి. గోదావరి నీరు రాజకీయాలకు కాదు, ప్రజల జీవితాలకు ఉపయోగపడాలి. రాష్ట్రాల మధ్య విభేదాలకు కాదు, అభివృద్ధికి వేదిక కావాలి. తుమ్మిడిహట్టి విషయంలో కేంద్రం నాయకత్వం వహిస్తే అది కేవలం ఒక ప్రాజెక్టును ముందుకు నడిపిన ఘనత మాత్రమే కాదు; సహకార సమాఖ్య వ్యవస్థకు కొత్త దిశను చూపిన చారిత్రక నిర్ణయంగా కూడా నిలిచిపోతుంది. ఇప్పుడు దేశం ఎదురు చూస్తున్నది అదే నాయకత్వం, అదే చొరవ.

# కొత్త యూట్యూబర్లకు కష్టకాలం

### మానిటైజేషన్ వాచ్‌టైమ్‌ను పెంపు

న్యూఢిల్లీ : కొత్త యూట్యూబర్లకు కష్టకాలం వచ్చింది. మానిటైజేషన్‌కు అవసరమైన వాచ్‌టైమ్‌ను ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం యూట్యూబ్ రెట్టింపు చేసింది. క్రియేటర్లు వీడియోల ద్వారా డబ్బు సంపాదించడానికి వీలు కల్పించే యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్‌లో చేపట్టిన మార్పుల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు యూట్యూబ్ బ్లాగ్‌పోస్ట్ వెల్లడించింది. ఇంతకు ముందు.. డబ్బు సంపాదించాలంటే కంటెంట్ క్రియేటర్లు గత 365 రోజుల్లో 4,000 వాచ్ అవర్స్ లేదా 10 మిలియన్ షార్ట్స్ వ్యూస్ ఉండాలి. అయితే.. కొత్త నిబంధనల ప్రకారం గత 365 రోజుల్లో 8,000 క్వాలి÷డ్ వాచ్ అవర్స్ లేదా గత 90 రోజుల్లో 20 మిలియన్ల షార్ట్స్ వీక్షణలు ఉండాలి. 1,000 మంది సబ్‌స్క్రైబర్‌లు ఉండాలనే నియమంలో మాత్రం ఎటువంటి మార్పు లేదని తెలిపింది. అయితే ఇప్పటికే యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్ లో ఉన్న క్రియేటర్లపై ఈ ప్రభావం ఉండబోదని పేర్కొంది. ప్రోగ్రామ్‌లో ఇప్పటికే 3 మిలియన్లకు పైగా కంటెంట్ క్రియేటర్లు ఉన్నారు. ఈ నిబంధనలు 2027 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నట్లు యూట్యూబ్ వెల్లడించింది. యూట్యూబ్ షార్ట్స్ ద్వారా వచ్చే ఆదాయం కోసం కూడా ఈ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం కొత్త నిబంధన ప్రవేశపెట్టింది. షార్ట్స్‌పై వచ్చే ప్రకటనలు, సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచుకోవడానికి అర్హత పొందాలంటే క్రియేటర్లు 90రోజుల వ్యవధిలో 10 మిలియన్ల షార్ట్స్ వ్యూస్ కలిగి ఉండాలి. ఈ నిబంధన కొత్త క్రియోటర్లతో పాటు ఇప్పటికే ఉన్నవారికి కూడా వర్తిస్తుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1నుంచి ఇది అమల్లోకి వస్తుంది. యూట్యూబ్ ప్రీమియం అందుబాటులో ఉన్న అన్ని దేశాలకు ఈ ప్లాట్‌ఫామ్ ప్రీమియం లైట్ సేవలను విస్తరించింది. ఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారా అందులోని కంటెంట్‌ను నిరంతరాయంగా చూడొచ్చు. ప్రీమియం లైట్ సేవలు భారత్‌లోనూ అందుబాటులో ఉన్నాయి. దీని ధర నెలకు రూ.89 కాగా, స్టాండర్డ్ ప్లాన్ ధర రూ. 149. దీనివల్ల క్రియేటర్లు అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని పేర్కొంది. యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రొగ్రామ్‌లో 2018 తర్వాత తొలిసారిగా భారీ మార్పులు చేయనున్నట్లు యూట్యూబ్ ప్రకటించింది. ఎ÷-లాట్‌ఫామ్‌లో క్రియేటర్ల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో మానిటైజేషన్ నిబంధనలను కంపెనీ మరింత కఠినతరం చేసింది. షార్ట్స్, ప్రకటనలు, ప్రీమియం ఆదాయ భాగస్వామ్యానికి సంబంధించిన నిబంధనలను సవరించింది. యూట్యూబ్ షాపింగ్‌లో నిర్దిష్ట మైలురాళ్లు చేరిన వారికి బోనస్‌లు, బ్రాండ్ డీల్స్‌కు ప్రోత్సాహకాలు, ట్రెండింగ్ కంటెంట్ ప్రారంభించి అభివృద్ధి చేసే వారికి అదనపు ఆదాయ అవకాశాలు కల్పించనుంది. యూట్యూబ్ ప్రీమియం లైట్‌ను అందుబాటులో ఉన్న అన్ని దేశాలకు విస్తరించనున్నారు. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చే నికర ఆదాయంలో 30 శాతం, ప్రీమియం లైట్ ద్వారా వచ్చే ఆదాయంలో 60 శాతం క్రియేటర్ల కోసం కేటాయిస్తారు. సభ్యులు చూసే సమయం, వీడియోల వ్యూస్ ఆధారంగా ఈ మొత్తాన్ని క్రియేటర్లకు పంపిణీ చేస్తారు. లాంగ్ ఫార్మ్ వీడియోలకు 55 శాతం, షార్ట్స్‌కు 45 శాతం రెవెన్యూ షేర్ లభిస్తుంది. అయితే యూట్యూబ్‌లో కొత్తగా మానిటైజేషన్ పొందాలనుకునే వారికి ఈ నిబంధనలు కాస్త సవాలుతో కూడుకున్నవే. ఇప్పటి వరకు ఉన్నదాని కంటే రెట్టింపు వాచ్‌టైమ్ సాధించడం అంత సులభమైన పని కాదు. కాబట్టి కేవలం వైరల్ కంటెంట్‌పై ఆధారపడకుండా ఒరిజినల్ కంటెంట్‌ను ఇస్తూ వ్యూస్ సాధించగలిగితే క్రియేటర్లకు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంటుంది.

# నేడు పలు దేశాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం

### భారత్‌లో కనిపించదని వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : ఆగస్టు 12వ తేదీ బుధవారం ఆషాఢ అమావాస్య ఒకటయితే ..ఇదే రోజు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. అయితే ఇది భారత్‌లో కనిపించదు. మొత్తం 55 దేశాల్లో సంపూర్ణంగా కనిపిస్తుంది. 33 దేశాల్లో పాక్షికంగా కనిపిస్తుంది. స్టేషన్ నోర్డ్, సప్ఫ్జుర్, బోర్గర్నాస్ , రెక్జావిక్, కెప్లావ్క్ సాన్టాండర్, బిల్బావో, గిజోన్, ఒవిడో, విటోరియా గస్టీజ్, ఎ కొరువా, లుగో, లోగ్రో, బుర్గోస్, పోన్‌ఫెరాడా, జరాగో తదితర దేశాల్లో సంపూర్ణ సూర్యగ్రహం కనిపిస్తుంది. ఐరోపాలోని పలు ప్రాంతాలు, వాయువ్య ఆఫ్రికా, ఉత్తర అమెరికాలోని కొన్ని భాగాల్లో పాక్షికంగా గ్రహణం కనిపిస్తుంది. ఈ గ్రహణం అసాధారణమైనదని ఐరోపాలోని ఖగోళ శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. స్పెయిన్‌తో సహా ఐరోపా ఖండంలోని కొన్ని ప్రాంతాల్లో సూర్యాస్తమయానికి దగ్గరగా ఈ గ్రహణం సంభవిస్తుంది. దీని వల్ల సాయంకాలం ఆకాశంలో సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణాన్ని వీక్షించే వారు తప్పని సరిగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. గ్రహణం పట్టిన సూర్యుడిని నేరుగా చూడటం వల్ల కంటికి నష్టం జరిగే అవకాశం అధికంగా ఉంటుంది. భారత్‌లో ఈ సూర్యగ్రహణం కనిపించదు. అలాగే దీఇనికి సంబంధించి ఎలాంటి ఆందోళనా వలదని అంటున్నారు. భారత్‌లో 2034, మార్చి 20న సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇది ఆసియా అంతటా కొనసాగే ముందు భారత్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, సౌదీ అరేబియా, ఈజిప్ట్, ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో కనిపించనుంది.

# అవమానమే అమృతం

బ్రహ్మనిష్ఠుండు తనకు ఇతరులు చేసే సన్మానాన్ని విషంలా భావించాలి. అవమానాన్ని ఎల్లప్పుడూ అమృతంలా భావించి కోరుకోవాలి.సన్మానం పొందడంలో విశేషమేమీ లేదు. అవమాన అనుభవమే ఆధ్యాత్మిక సాధన. దానినే సాధకుడు అభ్యసించాలి. అదే సాధనకు గీటురాయి. ఈ ఉపనిషత్ వాక్యానికి అతికినట్టు సరిపోయే ఒక మహాభక్తుని ఉదంతం పరిశీలిద్దాం! పాండురంగని భక్తుడైన ఏకనాథుడు రోజూ గోదావరిలో స్నానం చేసి వచ్చి దేవతార్చన చేసుకునేవాడు. గిట్టనివారు ఎలాగైనా అవమానించాలని పథకం వేసుకుని ఒక ఆకతాయి పిల్లవాణ్ని ఉసిగొలిపారు. ఏకనాథుడు ఒకరోజు మామూలుగా నదిలో స్నానం చేసి ఒడ్డుకు రాగానే ఆ పిల్లవాడు తుపుక్కున ఉమ్మి వేసినాడు. ఏకనాథుడు నవ్వుతూ కిమ్మనకుండా మళ్లీ స్నానం చేసి వచ్చాడు. మళ్లీ ఆ కుర్రాడు అలాగే చేశాడు. ఈ విధంగా 107 సార్లు జరిగింది. ఏకబిగిన ఉమ్మి వేయడంతో ఆ పిల్లవాని నోరు ఎండిపోయింది. ఏకనాథుడు మాత్రం ఆ ఆకతాయిని పల్లెత్తు మాటా అనలేదు. చివరికి ఆ తెంపరి బాలుడు పశ్చాత్తాపంతో భోరున ఏడుస్తూ ఏకనాథుడి పాదాలపై పడ్డాడు. 'ఫలానా వారు మిమ్మల్ని అవమానించాలని నన్ను పురమాయించార'ని జరిగింది విన్నవించాడు. ఏకనాథుడు ఆ పిల్లవాణ్ని కౌగిలించుకొని 'నాయనా! నీవు నాకు మేలే చేశావు. నీవల్ల ఈ రోజు 108సార్లు గోదావరిలో స్నానం చేసే పుణ్యం దక్కింది! ధన్యవాదాలు' అన్నాడు. అవమానాన్ని భరించే ఏకనాథుని క్షమాగుణం సదా స్మరణీయం, ఆచరణీయం!



ఆధ్యాత్మికం

# ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వార్తాపత్రికల పాత్ర కీలకం

**● సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కరీంనగర్ టౌన్, ఆగస్టు11(ది క్రైమ్ న్యూస్):** ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో పాటు సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో వార్తాపత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రముఖ వార్తాపత్రిక 23వ వార్షికోత్సవ వేడుకల్లో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ప్రజలకు విశ్వసనీయమైన సమాచారాన్ని అందిస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావడంలో సదరు వార్తాపత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛకు, బాధ్యతాయుతమైన జర్నలిజానికి ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడం వార్తాపత్రికల బాధ్యత అని అన్నారు. 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని యాజమాన్యానికి, పాత్రికేయులు, సిబ్బందికి మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరింత ఉన్నత ప్రమాణాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# సుల్తానాబాద్‌లో 200 మీటర్ల జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ

**- ఉత్సాహంగా పాల్గొన్న 2,000 మంది విద్యార్థులు - ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, నాయకులు సురేష్ రెడ్డి, మీసా అర్జున్ రావు**

**సుల్తానాబాద్, ఆగస్టు 11 (ది క్రైమ్ న్యూస్):** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలో మంగళవారం భారీ తిరంగా ర్యాలీ అత్యంత వైభవంగా జరిగింది. బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, హర్ ఘర్ తిరంగా కన్వీనర్ ఉషణ అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 2,000 మంది విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి ఉత్సాహంతో కదంతొక్కారు. విద్యార్థులు సుమారు 200 మీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు చేసిన 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' నినాదాలతో సుల్తానాబాద్ పట్టణ వీధులన్నీ మార్మోగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు మీసా అర్జున్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జాతీయ జెండా భారతదేశ సార్వభౌమత్వానికి, ఐక్యతకు, మహనీయుల త్యాగాలకు ప్రతీక అని కొనియాడారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని, దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,

కాసాగోని నిర్మల, కందునూరి కుమార్, ఎండీ రఫీక్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కొల్లూరి సంతోష్ కుమార్, కోట నాగేశ్వర్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, బండారి లత, పుచ్చకాయల హనుమంత రెడ్డి, రాజన్న పటేల్, ఎల్లేంకి రాజన్న, గుడ్ల... వెంకటేష్, వలస సాయి, ఎర్రం సంతోష్ రెడ్డి, వీరగోని కిరణ్, వెంకటేష్ దాసరి, పొన్న శ్రీనివాస్, ఈర్ల ప్రశాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు, విద్యాసంస్థల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# న్యూ విజన్ జూనియర్ కాలేజీ వద్ద నిత్యం ట్రాఫిక్ అంతరాయం

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 11:** ఖమ్మం బైపాస్ రోడ్డులోని న్యూ విజన్ జూనియర్ కాలేజీ క్యాంపస్ వద్ద ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు ఉదయం 7:00 గంటల నుండి 8:00 గంటలు ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది వాహనాలతో బైపాస్ రోడ్డుపై రద్దీ ఏర్పడి, హైవేపై రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని చెబుతున్నారు. కళాశాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నప్పటికీ, వారి వాహనాలను నిలిపేందుకు సరైన పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు రహదారి పక్కనే, కొన్నిసార్లు ప్రధాన రహదారిపైనే నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ స్తంభిస్తోందని పేర్కొంటున్నారు. అత్యంత రద్దీగా ఉండే బైపాస్ రోడ్డులో ఈ పరిస్థితి ప్రమాదాలకు కూడా దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రతతో పాటు రహదారి భద్రతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన యాజమాన్యం, పార్కింగ్ సమస్యపై తగిన చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయడంపైనే దృష్టి పెట్టి, క్యాంపస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా పార్కింగ్ వంటి అంశాలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ప్రశ్నించిన స్థానికులతో కాలేజీ యాజమాన్యం సరైన రీతిలో స్పందించకుండా కాలయాపన చేస్తోందని వారు అంటున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డీఈఓ తక్షణమే స్పందించాలి ఈ సమస్యపై ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తక్షణమే స్పందించి న్యూ విజన్ జూనియర్ కాలేజీ పరిసరాలను

పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. కళాశాలకు సరైన పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం, రహదారిపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవడం, విద్యార్థుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పార్కింగ్‌కు అనువైన స్థలం లేకుండా, నిత్యం ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నట్లయితే ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బంది కలగని ప్రత్యామ్నాయ ప్రదేశానికి క్యాంపస్‌ను మార్చే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. "విద్యాసంస్థ నిర్వహణతో పాటు ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కూడా ముఖ్యమే. అధికారులు ఇప్పటికైనా స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి" అని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దళిత, గిరిజన జర్నలిస్టులంతా డేంజర్ జోన్‌లో ఉన్నారు

**- ప్రజా సమస్యలపై జర్నలిస్టుల కలం ప్రశ్నించాలి**

**- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న, వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్**

**కరీంనగర్ టౌన్, ఆగస్టు11(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆధిపత్య కులాలకు చెందిన జర్నలిస్టులు గ్రీన్ జోన్‌లో ఉంటే, దళిత, గిరిజన జర్నలిస్టులంతా డేంజర్ జోన్‌లో ఉన్నారని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న అన్నారు. దళిత, గిరిజన జర్నలిస్టులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులోని కే-కన్వెన్షన్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ తొలి జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత, గిరిజనులు అన్ని రంగాల్లో ఎదుర్కొంటున్న వివక్ష, అణచివేత జర్నలిజం రంగంలోనూ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తారని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. అయితే దళిత, గిరిజన జర్నలిస్టులే సమస్యల్లో చిక్కుకునే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమన్నారు. రాష్ట్రం నుంచి జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని గంగన్న పేర్కొన్నారు. దళిత, గిరిజన జర్నలిస్టులను అణచివేసే ప్రయత్నాలు జరిగితే సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థల బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థుల తరలింపు

**యు ఎస్ ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా కమిటీ నిరసన**

**స్పందించి బస్సును సీజ్ చేసిన ఆర్టీఓ అధికారులు**

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 11:** ఖమ్మం నగరంలో శ్రీ చైతన్య విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఒకే బస్సులో 100 మందికి పైగా విద్యార్థులను ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయని యుఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు, తల్లిదండ్రులు సంఘం నాయకులు కలిసి బస్సును ఆపి విద్యా సంస్థ యాజమాన్యానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ మాట్లాడుతూ "కార్పొరేట్ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య, విద్యార్థుల నుండి వేల రూపాయలు బస్సు ఫీజుల రూపంలో వసూలు చేస్తూ, కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు. సీటింగ్ సామర్థ్యం కంటే రెట్టింపు స్థాయిలో, సుమారు 100 మంది విద్యార్థులను ఒకే బస్సులో మేకల మందలా తరలిస్తున్నారు. అత్యవసర సమయంలో ప్రమాదం జరిగితే విద్యార్థుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు?" అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థుల భద్రతను గాలికి వదిలేసి, లాభాపేక్షే ధ్యేయంగా వ్యవహరిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల బస్సుల ఫిట్‌నెస్‌ను సమగ్రంగా తనిఖీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యు ఎస్ ఎఫ్ ఐ నిరసన మరియు ఫిర్యాదుకు తక్షణమే స్పందించిన రవాణా శాఖ (ఆర్ టి ఓ) అధికారులు, పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థకు చెందిన బస్సును అక్కడికక్కడే సీజ్ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి విద్యా సంస్థపైనా అయినా చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఈనెల 13న మెడికవర్ హాస్పిటల్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**కరీంనగర్ టౌన్, ఆగస్టు11(ది క్రైమ్ న్యూస్):** క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, ఇందుకోసం ప్రజలు అవగాహన పెంచుకోవాలని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లోని మెడికవర్ హాస్పిటల్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.శిబిరం వివరాలు:తేదీ: 13 ఆగస్టు 2026, గురువారం సమయం: ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకువేదిక: మెడికవర్ హాస్పిటల్, సివిల్ హాస్పిటల్ వెనుక, కరీంనగర్ఉచితంగా అందించే పరీక్షలు: మహిళలకు: మామోగ్రామ్ (రొమ్ము క్యాన్సర్ పరీక్ష), పాప్ స్మియర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్ష) పురుషులకు: పరీక్ష (ప్రోస్టేట్ క్యాన్సర్ పరీక్ష)అందరికీ: ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ (నిపుణులైన వైద్యుల సలహాలు) క్యాన్సర్ పట్ల నిర్లక్ష్యం వీడి, ఈ సువర్ణ అవకాశాన్ని కరీంనగర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. రిజిస్ట్రేషన్, అపాయింట్‌మెంట్ కోసం ముందుగా పేరు నమోదు చేసుకోవడానికి 91330 09299 లేదా 040 6833 4455 నంబర్లలో సంప్రదించగలరు."మీ ఆరోగ్యం... మీ బాధ్యత! క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి -- ఆరోగ్యంగా ఉండండి."

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు సుల్తానాబాద్ ఐపీఎస్ విద్యార్థుల ఎంపిక

**సుల్తానాబాద్, ఆగస్టు11(ది క్రైమ్ న్యూస్):** స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్ క్రీడలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈనెల 4న సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల వేదికగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఘన విజయం సాధించి, రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధించారు. వివిధ వయో విభాగాల్లో విజేతల వివరాలు: 11 సంవత్సరాల బాలుర విభాగం: ఏ.అనంత్ (బంగారు పతకం). 13 సంవత్సరాల బాలబాలికల విభాగం: టి. అభిజ్ఞశ్రీ (బంగారు పతకం), వి. మనోభిరం (రజత పతకం), రిదీష్ నందన్ (కాంస్య పతకం). 15 సంవత్సరాల బాలికల విభాగం: ఈ. వర్షిత (బంగారు పతకం), ఎస్. సాత్విక (రజత పతకం). 17 సంవత్సరాల బాలికల విభాగం: కే. మనస్విని (బంగారు పతకం), హరిణి (కాంస్య పతకం), కావ్య (కాంస్య పతకం). పాఠశాల యాజమాన్యం అభినందనలు: విద్యార్థుల అద్భుత విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్యనారాయణను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయని, క్రీడల్లో రాణించేందుకు పాఠశాల తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# బైక్ మెకానిక్ సోదరులకు అండగా ఉంటా

**- మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో టూ వీలర్ మెకానిక్‌లకు మూడురోజుల పాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని బైక్ మెకానిక్ లకు ఎల్లవేళలా అండగా ఉంటానని వారి సమస్యలు పరిష్కరిస్తానని, ఎటువంటి ఆపద సమయంలోనైనా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో బైక్ మెకానిక్ సంక్షేమ సంఘం భవనానికి కృషి చేస్తానని అన్నారు. గత 25 సంవత్సరాలుగా బైక్ మెకానిక్ సంఘం గౌరవ అధ్యక్షునిగా తనను అభిమానిస్తున్న బైక్ మెకానిక్ సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బైక్ మెకానిక్ సోదరులు మున్సిపల్ చైర్మన్ మల్లయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నూతన ఎస్ఐ సదాకర్‌ను సన్మానించిన నేతలు

**ధర్మపురి ఆగష్టు 11, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. సదాకర్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట సుధాకర్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, న్యాయవాది జాజాల రమేష్, దోనూరు సర్పంచ్ దాసరి పురుషోత్తం, అక్సాయ్ పల్లె సర్పంచ్ ఎదుల మహేష్, ఆరేపల్లి సర్పంచ్ గుగ్గిళ్ల మధుకర్, నక్కలపేట ఉపసర్పంచ్ బాధినేని వెంకటేష్, తీగలధర్మారం మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజరపు నాగేందర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మపురి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- కొత్త పెన్షన్ సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి

**ధర్మపురి, ఆగస్టు 11, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలలో భాగమైన చేయూత పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ పథకం అర్హులైన ప్రజల నుంచి కొత్త పెన్షన్‌లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించేందుకు కొత్త పెన్షన్ సహాయ కేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సహాయ కేంద్రం ద్వారా వివిధ వర్గాలకు చెందిన అర్హులైన ప్రజలకు చేయూత పెన్షన్ పథకానికి సంబంధించిన సమాచారం, దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాలు మరియు ఇతర సహాయాన్ని అందించనున్నారు. సహాయ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకునే అర్హులైన వర్గాల వారు వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, డయాలసిస్ బాధితులు,ఫైలేరియా బాధితులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు అయినా వారు ఈ కొత్త పెన్షన్ సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని, పెన్షన్ పథకానికి సంబంధించిన సేవలను పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందేలా అవసరమైన సహాయాన్ని అందిస్తాం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎల్ నినో వర్ష భావంతో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలి

- ఏ ఐ పి కే ఎం ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 11:** వర్షాభావంతో రాష్ట్రంలో, జిల్లాలో, మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతి వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ ల పిలుపులో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు కి మంగళ వారం వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సజావుగా సకాలంలో ఉంటాయన్న వాతావరణ నిపుణుల మాటలతో ప్రజలంతా వ్యవసాయ సాగుకు సిద్ధపడ్డారు విత్తనాలు వేసారు. అక్కడక్కడ చిరుజల్లులు తప్ప భారీ వర్షాలు లేక రైతాంగమంతా తీవ్ర నష్టపోయింది. వేసిన పంటలు విత్తనాలు మొలకెత్తగా మొలకెత్తిన విత్తనాలు ఎండిపోయే దశలో తీవ్ర విషాదంలో రైతాంగం ఉన్నది. ఇట్టి పరిస్థితుల్లో వర్షాభావంతో నష్టపోయిన రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ముఖ్యంగా తిరిగి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఉపయోగపడే స్వల్పకాలిక పంటలకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా సకాలంలో క్షేత్రస్థాయిలో అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రైతుల రుణాలు పూర్తిగా రద్దుచేసి ఒకేసారి రుణమాఫీ చేయాలి కొత్తగా వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలి పంటకు బీమా అమలు చేయాలి పశుగ్రాసం, రాబోయే రోజులలో మంచినీటి సరఫరా గ్రామాలకు సమకూర్చాలని, రాష్ట్రంలో, జిల్లాలో, మండలంలో వర్షాభావ పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఎల్ ని నో వలన అతిలిని స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడు గంటుతున్నాయి ప్రాజెక్టుల కుంటలు చెరువులోకి నీరు చేరని పరిస్థితి ఉంది. దీంతో సాగు పనులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడ్డది ఇట్టి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతాంగాని అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 700 రూపాయలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. వ్యవసాయ కూలీలకు నెలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా 1000 జీవన భృతి మరియు కరువు ఉత్తం ప్రతి కుటుంబానికి 20 కేజీల బియ్యం, 7500 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వెంకయ్య, అప్పారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు రేపాకుల శివలింగం, ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) నాయకులు కే వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సోమనపల్లి వెంకటేశ్వర్లు, రెంటాల యాదగిరి, కూరాకుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఆరోపణలపై మంథని మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు
- ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మంథని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.ఎన్. జయ ప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆగస్టు 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించి ప్రాథమికంగా విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రాథమిక విచారణలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విధుల పట్ల అంకితభావం లోపించడం, ప్రభుత్వ ఉద్యోగికి తగని ప్రవర్తన వంటి అంశాలు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ప్రవర్తనా) నిబంధనలు, 1964లోని రూల్ 3(1), 3(2) నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని రూల్ 20 ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ రూల్స్, 1991లోని రూల్ 8(1) ప్రకారం శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలంలో జీవనాధార భత్యంతో పాటు డి.ఎ. మరియు ఇతర పరిహార భత్యాలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

## ఉపాధి పోర్టల్‌లో యువత నమోదు చేసుకోవాలి

**ఉద్యోగ అవకాశాలు, నైపుణ్య శిక్షణకు ఇదే ఆధారం**

**జిల్లా ఉపాధి అధికారిణి ఎం. రాధిక**

**మేడ్చల్, ఆగస్టు 11(ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా రాష్ట్రంలోని ప్రధాన పారిశ్రామిక క్లస్టర్లలో ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. జిల్లాలో అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు, లాజిస్టిక్స్, తయారీ రంగాలకు చెందిన సంస్థలు ఉండటంతో ప్రతి రోజు వివిధ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని జిల్లా ఉపాధి అధికారిణి ఎం. రాధిక తెలిపారు. ఆయా సంస్థల యజమానులు తమకు అవసరమైన ఉద్యోగ ఖాళీలకు సంబంధించిన వివరాలను జిల్లా ఉపాధి కార్యాలయానికి పంపుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువత పూర్తి వివరాలు జిల్లా ఉపాధి కార్యాలయంలో అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. అందువల్ల మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని నిరుద్యోగ యువత తప్పనిసరిగా తెలంగాణ ఉపాధి పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఉపాధి పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఉద్యోగార్థులకు ఉపాధి కార్డు పొందడంతో పాటు, జిల్లాలో నిర్వహించే వివిధ అవగాహన కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఈ డేటాను వినియోగిస్తామని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు ఇలా.. ఉద్యోగార్థులు www.employment.telangana.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి జీతీఐ సావకాశాల హాజీరాల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి సూచించారు. నమోదు సమయంలో విద్యార్హతలకు సంబంధించిన గాజు మెమో, బోనాఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, నివాస ధ్రువపత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో తదితర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఉద్యోగార్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను సిఫారసు చేయడంతో పాటు, ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లో పాల్గొనే అవకాశం కూడా ఉపాధి పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారికి కలుగుతుందని చెప్పారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే ఉపాధి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎం. రాధిక కోరారు.

# కత్తితో హల్‌చల్.. వ్యక్తి అరెస్ట్

**మేడ్చల్, ఆగస్టు 11( ది క్రైమ్ న్యూస్):** నేతాజీ నగర్‌లో కత్తితో తిరుగుతూ హల్‌చల్ చేసిన వ్యక్తిని కుషాయిగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. నేతాజీ నగర్ ప్రాంతంలో ఓ వ్యక్తి కత్తితో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని డయల్--100 ద్వారా కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం అందింది. దీంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా ఎం.జే. కాలనీ, స్ట్రీట్ నంబర్--3కు చెందిన పులి కృష్ణ (27) కూరగాయలు కోసే కత్తితో తిరుగుతూ కనిపించాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా కుటుంబ కలహాల నేపథ్యంలో మద్యం మత్తులో భార్యను బెదిరించేందుకు కత్తి పట్టుకుని బయటకు వచ్చినట్లు వెల్లడైంది. అనంతరం కృష్ణను కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారు.

## కళాకారుల బోనాల జాతర.. కనువిందైన ప్రదర్శనలు

**కుత్బుల్లాపూర్ ,గాజులరామారం, ఆగస్టు 11 (ది క్రైమ్ న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో కళాకారుల బోనాల జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సభ్యులు దరువు అంజన్న, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు దుద్దు రాహుల్ ఆధ్వర్యంలో వందలాది మంది కళాకారులు పాల్గొని వివిధ కళారూపాలను ప్రదర్శించారు. విద్యార్థుల నృత్యాలు, దరువులు, డప్పుల మోత, కోలాటాలు, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాలు, ఆటపాటలతో జాతర ప్రాంగణం సందడిగా మారింది. సంప్రదాయ కళారూపాలు, భక్తిగీతాలతో ప్రాంగణ వాతావరణం నెలకొంది. కళాకారుల ప్రదర్శనలను తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సలహాదారులు దరువు అంజన్న, దరువు ఎల్లన్న, అంతడుపుల నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో ఛైర్మన్ పదవి బీసీలకే కేటాయించాలి

**బీసీ కులాల ఐక్యవేదిక ఎండపల్లి మండల గౌరవ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్...**

**ఎండపల్లి, ఆగస్టు 11(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని సింగిల్ విండో ఛైర్మన్ పదవిని ఈసారి బీసీ సామాజిక వర్గానికే కేటాయించాలని బీసీ కులాల ఐక్యవేదిక మండల శాఖ గౌరవ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగిల్ విండో ఛైర్మన్ పదవిలో గత నలభై ఏళ్లుగా అగ్రవర్ణాలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కొనసాగుతున్నారని, సింగిల్ విండో ఛైర్మన్ పదవికి బీసీ సామాజిక వర్గ నాయకులు అర్హులు కారా అని ప్రశ్నించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగిల్ విండో ఛైర్మన్ లను నామినేటెడ్ పద్ధతిలో నియమిస్తున్నందున బీసీలకు అవకాశం కల్పించాలని, లేనియెడల ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# చేయూత పింఛన్ల దరఖాస్తులకు ఆగస్టు 31 వరకు గడువు

**పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 31వ తేదీ వరకు గడువు విధించినట్లు పురపాలక సంఘం చైర్మన్, కమిషనర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేయూత పింఛన్లకు సంబంధించి వివిధ కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు, అవసరమైన పత్రాలను అధికారులు వెల్లడించారు. వితంతు పింఛన్ కోసం 18 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలి. భర్త మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికేట్) సమర్పించాల్సిన్నారు. ఒంటరి మహిళ పింఛన్కోసం భర్త వదిలివేసిన మహిళలు 18 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలి. విడాకుల పత్రం, కోర్టు ఉత్తర్వులు లేదా విడిపోయినట్లు తెలిపే పత్రంతో పాటు కనీసం ఒక సంవత్సరం విడిపోయి ఉన్నట్లు నిర్ధారణ, తహసీల్దార్ నిర్వహించిన స్థానిక విచారణ నివేదిక సమర్పించాలన్నారు. అవివాహిత మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో 30 సంవత్సరాలు, పట్టణ ప్రాంతాల్లో 35 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండి పంచాయతీ కార్యదర్శి/వార్డు ఆఫీసర్ ధృవీకరణ పత్రం జతచేయాలన్నారు. దివ్యాంగుల పింఛన్ కోసం దరఖాస్తుదారు వయస్సుతో సంబంధం లేకుండా 40 శాతం వైకల్యం కలిగి ఉండాలి. వినికిడి లోపం ఉన్నవారికి 51 శాతం వైకల్యం ఉంటే సరిపోతుందన్నారు. యూడీఐడీ లేదా సదరం సర్టిఫికేట్ సమర్పించాలన్నారు. కల్లు గీత కార్మికుల పింఛన్ కోసం 50 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉండటంతో పాటు అబ్కారీ (ప్రొహిబిషన్ & ఎక్సైజ్) శాఖ జారీ చేసిన కల్లు గీత కార్మిక సహకార సంఘ సభ్యత్వ ధృవీకరణ పత్రం అవసరమన్నారు. చేనేత కార్మికుల పింఛన్ కోసమూ 50 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలి. చేనేత, జౌళి శాఖ జారీ చేసిన ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు.ఫైలేరియా (బోదకాలు) బాధితులు వయస్సుతో సంబంధం లేకుండా గ్రేడ్-××, గ్రేడ్-××× ఫైలేరియాసిస్ బాధితులు అర్హులని, . జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ద్వారా నమోదు, ధృవీకరణ పత్రం జతచేయాలన్నారు. డయాలసిస్ బాధితులు పింఛన్ కోసం వయస్సుతో సంబంధం లేకుండా ప్రస్తుతం డయాలసిస్ చికిత్స పొందుతున్న వారు అర్హులని, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ద్వారా నమోదు, ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి పురపాలక సంఘం చైర్మన్ మరియు కమిషనర్ లు కోరారు.

## తిరంగా యాత్రను విజయవంతం చేద్దాం

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 13 తేదీన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా యాత్రను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పిలుపును ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటూ, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న తిరంగా యాత్ర కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 13 తేదీన నిర్వహిస్తున్నామని,ఈ యాత్రకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామ చందర్ రావు గారు పాల్గొంటున్నారని తెలిపారు.దేశ సమైక్యతకు ప్రతీకగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించే విధంగా 500 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ కొనసాగుతుందని, పార్టీలకు అతీతంగా చేపట్టిన ఈ ర్యాలీలో పెద్దపల్లి పుర ప్రజలు, యువకులు, యువజన సంఘాలు, కార్మిక,కర్షక, వర్తక, వాణిజ్య, విద్యా సంస్థల అందరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, తిరంగా యాత్ర జిల్లా కో కన్వీనర్లు ఉషణ ఆన్వేష్, కావేటి రాజ గోపాల్, పట్టణ కన్వీనర్ మధుకరన్, పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి శివగారి సతీష్, రాజం మహంత కృష్ణ, రామగిరి అభిల్, పూదరి హరీష్, రజనీకర్ రెడ్డి, గాదాసి సతీష్, షిండే శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**ధర్మపురం, ఆగస్టు 11, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఆలయంలో రుద్ర నమకం చమకం, మన్యు సూక్తం, లక్ష్మీ సూక్తం పురుష సూక్తం తో మహా లింగార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తదనంతరం స్వామి వారికి హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేద పండితులు పణతుల వెంకటరమణ శర్మ, పణతుల గుండయ్య శర్మ, మధు రామ్ శర్మ, తాడూరి బలరాం శర్మ, పెండ్యాల చంద్రశేఖర శర్మ, అర్చకులు ద్వారక సాయి శర్మ, విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్ శర్మ, రాజగోపాల్ శర్మ, సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి

**- గ్రామ సభల ద్వారా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను ఎంపిక చేయాలని - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు**

**కామారెడ్డి ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి సమగ్ర గ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, గ్రామ సభల ద్వారా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ప్రణాళికలు రూపొందించాలి గ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళికలో ప్రజల అవసరాలకు ప్రాధాన్యం చెయూత సామాజిక భద్రతా పింఛన్ల దరఖాస్తుల పరిశీలన, నమోదు వేగవంతం చేయాలి ఇందిరమ్మ ఇళ్లు, జలశ్రీ కార్యక్రమాలను ప్రణాళికలో భాగంగా అమలు చేయాలి. 16వ ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గ్రామపంచాయతీలో సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. 2026--,2027- 2028--29 ఆర్థిక సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని మూడు సంవత్సరాల కాలానికి గ్రామపంచాయతీల సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, విద్య, ఆరోగ్యం, ఉపాధి, నీటి సంరక్షణ తదితర ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెయూత పింఛన్ల దరఖాస్తుల నమోదు చెయూత సామాజిక భద్రతా పింఛన్లకు సంబంధించి ఏడు రకాల పింఛన్లకు అర్హులైన వారి నుంచి వచ్చిన దరఖాస్తులను గ్రామస్థాయిలో స్వీకరించి, అర్హతలను పరిశీలించి, సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా పారదర్శకంగా దరఖాస్తులను పరిశీలించాలని, అర్హత కలిగిన వారికి నిబంధనల మేరకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం గ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళికలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, లబ్ధిదారులకు అందించాల్సిన సహకారం, నిర్మాణ పురోగతి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జలశ్రీ కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ జలశ్రీ కార్యక్రమం కింద వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలకు గ్రామపంచాయతీ ప్రణాళికల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. చెరువులు, కుంటలు, కాలువలు, ఇంకుడు గుంతలు, పొలాల కుంటలు, భూగర్భ జలాల పునర్భరణకు సంబంధించిన పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా గుర్తించి ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. ప్రతి చుక్క వర్షపు నీటిని సంరక్షించే విధంగా గ్రామస్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించాలి. 16వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు అందుబాటులోకి వచ్చే నిధులను గ్రామాల ప్రాధాన్యత అవసరాలకు అనుగుణంగా, నిబంధనల మేరకు వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, గ్రామ సభల ద్వారా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. రూపొందించిన ప్రణాళికల అమలును అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు సంస్థల కలెక్టర్ యన్ వై గిరి. డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి. డిపిఓ మురళి. సీఈవో చందర్. ఎంపీడీవోలు ఎంఈఓ లు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన బిఆర్ఎస్ నాయకులు

**● మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో విధ్వాసం జరుగుతుంది ● కమిషన్ల కోసమే అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు ● మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్**

**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్): ఆగస్టు 11:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మధిర పట్టణం లో అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మధిర పట్టణం లో సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా మంగళవారం నాడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో పట్టణం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు, సుందరీకరణ జరిగిందని కానీ ఇప్పుడు మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో విధ్వంసం జరుగుతుందని విమర్శించారు. డిప్యూటీ సీఎం గా భట్టి విక్రమార్క కేవలం కమీషన్ల కోసమే అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో పట్టణం లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. చెప్పుకోదగిన అభివృద్ధి పని ఒక్కటి కూడా జరగలేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కనీస నిబంధనలు కూడా పాటించకుండా ఇష్టానుసారంగా మార్కింగ్ చేసి కూల్చివేతలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇప్పటికే పట్టణం లోని రోడ్లను పూర్తిగా ధ్వంసం చేశారని వాటికి మరమ్మతులు చేయకుండానే మళ్లీ అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ పేరుతో రోడ్లను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మధిర లో అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ నాయకులు దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సరైన విధానంలో నడవకపోతే ప్రజలు తగిన

గుణపాఠం చెబుతారని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు, బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి, పల్లె పోతూ వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాసరావు ఉమా రెడ్డి, నారాయణ, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, కౌన్సిలర్ అప్పారావు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్): ఆగస్టు 10 :** తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు.. ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత. యార్లగడ్డ నరసింహారావు జన్మదిన సందర్భంగా మధిర పట్టణలో రెడ్డి గడ్డం నందు గల ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని సోమవారం నాడు మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి ధర్మపత్ని లక్ష్మీ తులసి కుమారుడు యార్లగడ్డ అశోక్ కుమార్- సాహితీ ,నిశాల్ -దర్శిని ,శ్రీ వాకా కృష్ణారావు- లక్ష్మీ వాసవి, జ్ఞాన కార్తీక్. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం నరసింహారావు పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా అనాధ ఆశ్రమాలలో నిర్వహిస్తూ ఎంతోమంది పేదవారికి భోజనం అందిస్తున్న, యార్లగడ్డ నరసింహారావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి స్నేహితులు వేముల తిరుపతి రావు (అధ్యక్షులు కిరాణా మర్చంట్),శ్రీ యార్లగడ్డ రమేష్, రంగా రూప శ్రీనివాసరావు (కౌన్సిలర్) చిమ్మట వాసుదేవరావు, శ్రీ కందుల రాంబాబు, కపిలవాయి జగన్మోహన్ రావు, శ్రీ వేముల ఆంజనేయులు, శ్రీ తూములూరి ఉపేందర్ రావు, వెచ్చ శ్రీనివాసరావు, కేతేపల్లి రాజశేఖర్ ,శ్రీ కొల్ల రామకృష్ణ, యర్రగుంట రమేష్ ,శ్రీ రాయల కొండలరావు, తూములూరి కృష్ణారావు, చావలి రామరాజు, పరిమి పరామయ్య, కిట్టు, దేవిశెట్టి కృష్ణ, నల్లబోతు నరసింహారావు, కోట రంజిత్, శ కె

నాగరాజు, మధిర వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల బాలకోటి, వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ కమిటీ సభ్యులు, 21 వ వార్డు సభ్యులు అభిమానులు, యార్లగడ్డ నరసింహారావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మద్యం మత్తులో అల్లరి.. 10 మందికి జైలు

**మహిళలను వేధిస్తూ.. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ హల్‌చల్**

**మేడ్చల్, ఆగస్టు 11( ది క్రైమ్ న్యూస్):** రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అల్లర్లకు పాల్పడుతూ, మహిళలను వేధిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించిన 10 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి సమయాల్లో మద్యం సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్న వారిపై పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ అల్లర్లకు పాల్పడుతున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై సంబంధిత చట్ట నిబంధనల మేరకు పెట్టీ కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన న్యాయస్థానం 10 మంది నిందితులకు ఒక్కొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష విధించింది. దీంతో మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా, ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టమైంది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అల్లర్లకు పాల్పడటం, మహిళలను వేధించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. రాత్రి వేళల్లో ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై నిఘా కొనసాగుతుందని తెలిపారు.

# ఎదురెదురుగా ఢీకొన్న కారు - స్కూటీ.. ఒకరి మృతి

**దమ్మాయిగూడలో రోడ్డు ప్రమాదం.. మహిళకు తీవ్ర గాయాలు**

**మేడ్చల్, ఆగస్టు 11(ది క్రైమ్ న్యూస్):** ఎదురెదురుగా వస్తున్న కారు స్కూటీని ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందగా, అతని భార్య తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన దమ్మాయిగూడలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం లక్ష్మీనగర్ కాలనీకి చెందిన షేక్ నాగూర్ షరీఫ్ (59), ఆయన భార్య షేక్ కరీమున్నీసా (56) బాలాజీనగర్‌లో రాయల్ కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి బాలాజీనగర్ నుంచి దమ్మాయిగూడ వైపు జూపిటర్ స్కూటీ (టీఎస్ 08 జీక్యూ 6957)పై వెళ్తున్నారు. దమ్మాయిగూడ ఇన్‌స్టామార్ట్ సమీపంలోకి చేరుకోగానే ఎదురుగా వచ్చిన స్విఫ్ట్ కారు (టీఎస్ 07 ఈఏ 9745)ను డ్రైవర్ నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ స్కూటీని ఢీకొట్టాడు. దీంతో దంపతులు రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని దమ్మాయిగూడలోని ఆదిత్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి షేక్ నాగూర్ షరీఫ్ అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఆయన భార్య కరీమున్నీసాకు తల, వెన్నుపై తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఈసీఐఎల్‌లోని జెనియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన స్విఫ్ట్ కారు డ్రైవర్‌ను టీ.సందీప్‌గా గుర్తించారు. ఘటనపై మృతుడి కుమారుడు షేక్ ఉస్సేన్ ఫిర్యాదు చేయడంతో జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసులు విచారణ చేపట్టారు.

# వనమహోత్సవంతో పచ్చదనానికి బాటలు వేయాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి**

**ధర్మపురి, ఆగస్టు 11, (ది క్రైమ్ న్యూస్):** వనమహోత్సవంతో ధర్మపురి పట్టణంలో పచ్చదనానికి బాటలు వేయాలని ప్రజలకు పిలుపునిస్తూ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మొక్కలు నాటారు. 2026--27 వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ( సి.డి. ఎం.ఏ.) ఆదేశాల మేరకు ధర్మపురి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి పాల్గొని కదంబం మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్ పర్సన్ నాగలక్ష్మీ మాట్లాడుతూ చెట్లు మనిషి జీవనానికి ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె ప్రజలకు సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నామని ఆమె తెలిపారు. వనమహోత్సవంలో పట్టణ ప్రజలు కూడా భాగస్వాములై తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని చైర్ పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ గంగాధర్, శానిటరీఇన్స్పెక్టర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బిల్లులకు బ్రేక్.. పేదలకు షాక్!

**- చివరి బిల్లు కోసం మూడు నెలలుగా ఎదురుచూపులు - అప్పుల ఊబిలో లబ్ధిదారులు - స్పందించకపోతే ఆందోళన తప్పదు - ఆవునూరి సతీష్ మహారాజ్**

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం.. ఇప్పుడు బిల్లుల జాప్యంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇప్పటికే మూడు విడతల బిల్లులు మంజూరు చేసిన ప్రభుత్వం.. చివరి బిల్లును మాత్రం మూడు నెలలుగా నిలిపివేయడంతో పేదలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు చేతిలో డబ్బులు లేకపోయినా.. ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందన్న నమ్మకంతో చాలామంది లబ్ధిదారులు అప్పులు చేసి నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. అయితే చివరి బిల్లు అందకపోవడంతో అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పలువురు లబ్ధిదారులు చివరి బిల్లు కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేదల ఇళ్లు పూర్తయ్యాయి.. కానీ ప్రభుత్వ బిల్లు మాత్రం ఆగిపోయింది అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా బిల్లుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడంపై ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న చివరి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు ఆవు నూరి సతీష్ మహారాజ్ డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో ధర్మ సమాజ్ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# బోనస్ కావాలా బాబూ.. ఐతే రసీదు తెచ్చుకో

**- విత్తనం రైతుదే మరి బోనస్‌కు రసీదెలా? - కొనుగోలు రసీదు కావాలంటున్న అధికారులు - రసీదు లేకుంటే బోనస్ ఫట్ - 500 బోనస్ పై అన్నదాతల అయోమయం - వ్యవసాయ శాఖ మరో మెలిక - ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం...**

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** "అయ్యా వ్యవసాయ అధికారి గారూ ... మీరు గవర్నమెంట్ చెప్పమన్నది చెబుతున్నారు. నేను గత సీజన్‌లో పండించిన బీపీటీ 5204 వడ్ల నుంచే విత్తనం దాచుకున్న... ఈ వానాకాలంలో అదే విత్తనంతో నారు పోశా.. ఏ డీలర్ దగ్గర విత్తనం కొనలేదు. మరి నాకు ?500 బోనస్ వస్తుందా? నేను ఎక్కడ ఆన్‌లైన్ చేయించుకోవాలి?" అంటూ పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన రైతు చింతం మొగిలి ప్రశ్నిస్తున్నాడు. మొదట ప్రభుత్వం పది రకాల సన్న వడ్లను ప్రకటించి వాటిని సాగు చేసిన రైతులకు ?500 బోనస్ ఇస్తామని చెప్పింది. ఆ తర్వాత ఏడు రకాలకే పరిమితం చేసింది. ఇప్పుడు మళ్లీ డీలర్ దగ్గర విత్తనం కొనుగోలు చేసిన రసీదు ఉండాలని, ఆ వివరాలు నమోదు చేసుకోవాలని చెబుతోంది. ఇక్కడే రైతుల అసలు ప్రశ్న మొదలవుతోంది. గత సీజన్‌లో పండించిన బీపీటీ 5204లోంచి విత్తనం దాచుకుని ఈ వానాకాలంలో సాగు చేసిన రైతు డీలర్ దగ్గర రసీదు ఎలా తెచ్చుకోవాలి? తన పొలంలో పండిన విత్తనానికి కూడా డీలర్ బిల్లు కావాలా? అసలు రైతు అమ్మకం కోసం ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చినప్పుడు... ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాలలో ఆ ధాన్యం ఉందా లేదా అని పరిశీలించి నిర్ణయించవచ్చు కదా? ఉంటే బోనస్ ఇవ్వాలి... లేకపోతే ఇవ్వకూడదు. దానికి ఇన్ని రసీదులు, ఆన్‌లైన్‌లు, ధ్రువీకరణల రగడ ఎందుకు? బోనస్ రైతు పండించిన ధాన్యానికి ఇవ్వాలా... డీలర్ ఇచ్చిన రసీదుకు ఇవ్వాలా? రైతును ఆదుకోవాలంటే నిబంధనలు సులభం చేయాలి. ప్రకటనల మీద ప్రకటనలు చేసి, చివరకు "రసీదు ఎక్కడ?" అంటూ రైతును డీలర్ చుట్టూ తిప్పడం మాత్రం న్యాయం కాదని ఈ రైతు అంటున్నారు. రైతు విత్తనం దాచుకుంటే తప్పా? లేక రసీదు దాచుకోకపోవడం తప్పా? చింతం మొగిలి ప్రశ్నకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ స్పష్టమైన సమాధానం చెప్పాల్సిందే.

# వెదురుతో చేతివృత్తులు చేసే మేదరులను ఆదుకుంటాం

● **కేంద్ర డీఎన్‌టీ డెవలప్‌మెంట్ బోర్డు కమిటీ సభ్యులు భరత్ బాయ్**

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్): ఆగస్ట్ 11** : వెదురుతో పనిముట్లు తయారు చేసే మేదరులు, డెకరేషన్ రంగంలో పనిచేస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలతో ఆర్థిక సహకారం అందిస్తామని కేంద్ర డీఎన్‌టీ డెవలప్‌మెంట్ బోర్డు కమిటీ సభ్యులు భరత్ బాయ్ తెలిపారు. నాగోల్‌లోని ఈషా ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం డెకరేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వెదురుతో పనిముట్లు తయారు చేసే, డెకరేషన్ పనులు చేసే మేదరులను డీఎన్‌టీ జాబితాలో చేర్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి సీడ్ పథకం ద్వారా అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, మేదరులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి డెకరేషన్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నందికంటి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోరీగల శ్రీనివాస్ మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుంచి అంత్యక్రియల వరకు మేదరుల కులవృత్తి ఏదో ఒక విధంగా ఉపయోగపడుతుందని అన్నారు. మేదరులంతా సంఘటితమై డెకరేషన్ విభాగం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి ఆయా కులాలకు చెందిన నాయకులు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు రావినూతల శశిధర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు కులవృత్తులు చేసే వారు మూలస్తంభాలన్నారు. ధార్మిక కార్యక్రమాల్లో డెకరేషన్ విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, రాబోయే గణేష్ ఉత్సవాల్లో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవ సమితి నాయకులు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో మేదరులు సంఘటితమై వ్యాపార రంగంలో ముందుకు సాగాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం రామకృష్ణుడు డెకరేషన్ కార్మికులకు ప్రమాద బీమా, ఎస్‌బీఐ ద్వారా అందుబాటులో ఉన్న బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డెకరేషన్ పనులు చేసే మేదరులకు లేబర్ కార్డు రిజిస్ట్రేషన్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా డెకరేషన్ కార్మికులకు టీఎంఎండీవీ గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మల శ్రీనివాస్, ఇందూరు శ్రీనివాస్, ప్రతాపగిరి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఇందూరు గంగాధర్, పులి శివకుమార్, కోఆర్డినేటర్ కుమార్ మహేంద్ర, డీఎన్‌టీ నాయకులు చిత్తరంజన్, డెకరేషన్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాతకోటి భిక్షపతి, కోశాధికారి పారాసాని ఈశ్వర్, ప్రచార కార్యదర్శి పారసాని ప్రదీప్, ఉపాధ్యక్షులు అంగళ్ళ శ్రీనివాస్, మురళీకృష్ణ, గుడుమల గోవిందు, రవికుమార్, షేర్ల సురేష్, సంపత్ కుమార్, ఎలమల యాదగిరి, ప్రతాపగిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జెండావిష్కరణ నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా. భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కేంద్రంలో బస్టాండ్. దగ్గర సిపిఐ జెండావిష్కరణ నిర్వహించిన. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆగస్టు 9 నుండి 14 వరకు కామారెడ్డి జిల్లాలో పాదయాత్ర లు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు అదేవిధంగా. కేంద్ర ప్రభుత్వము ధరలను పెరుగుదలను తక్షణ అరికట్టాలని. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి లని మరియు ప్రతి యువకులకు ఉద్యోగ కల్పించాలని. మహిళా రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని కార్మిక హక్కులను పరిరక్షించాలని. అదేవిధంగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్. పెరిగిన ధరలను తగ్గించాలని. రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎరువుల ధరలు తగ్గించాలని. స్వామినాథ సిఫార్సులు అమలు చేయాలని. ఆమె అన్నారు. ఈనెల 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచార – –పాదయాత్రల కు సిపిఐ పిలుపునిచ్చింది ఈ పాదయాత్ర లు 2026 సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో రామ్ లీలా మైదానంలో జరగబో. బహిరంగ సభ ర్యాలీ తో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు పాదయాత్రలను సెప్టెంబర్ ఒకటి మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రామారెడ్డి మండల కేంద్రంలో భారీ ర్యాలీ అనంతరం రాజమ్మ తండాలో రైతులతో సదస్సు నిర్వహించడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. జెండావిష్కరణ నిర్వహించిన. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ బాల్ రాజ్. నాయకులు. ఎస్ డి. హైదర్ రాజమణి దేవయ్య ప్రవీణ్ రఫీ క్. శ్రీనివాస్. మౌలాన్ బి. శుక్రు. రాజ్ మహమ్మద్. శ్యామల. లక్ష్మి. శివప్రసాద్. సంపత్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## కాంగ్రెస్‌లో చేరినా ప్రభుత్వ నిధులు ఇవ్వడం లేదు అన్నారు: ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరినా ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్?రెడ్డి అన్నారు.బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరినా నిధులు ఇవ్వడం లేదన్నారు. బీఆర్ ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం అనంతరం కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వం ఆయనను ప్రభుత్వ సలహాదారుగా సైతం నియమించింది. అయితే మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్? ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కేసీఆర్ వల్లే అభివృద్ధి జరిగింది అని చెప్పారు. తాను కొన్ని రాజకీయ పరిణామాల వల్ల పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. నిధులు కావాలని రేవంత్ రెడ్డి తమ్ముడి దగ్గరికి తన కుమారుడిని పంపితే.. బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు రూపాయి కూడా నిధులు ఇవ్వమని చెప్పి పంపించారన్నారు. దీంతో కొన్ని రోజుల తర్వాత తప్పక పార్టీ మారాల్సి వచ్చిందని తెలిపారు.మంత్రులు ఫోన్? లేపడం లేదు బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను సీఎం రేవంత్?రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నానని పోచారం తెలిపారు. అయినా నిధులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో పనులు ఆపేశారన్నారు. నిధుల కోసం సీఎం రేవంత్?రెడ్డి, ని కలిస్తే.మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటికి తన ముందే చెప్పారన్నారు. మరుసటి రోజు వారికి ఫోన్? చేస్తే లిఫ్ట్? చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మాటలు మంత్రులు లెక్క చేయడం లేదన్నారు. ఆరు నెలల్లో బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని సీఎం చెబితేనే కండువా కప్పుకున్నానని తెలిపారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి 50 సార్లు ఫోన్? చేశా మంత్రులకు చెప్పినా నిధులు ఇవ్వలేదని మళ్లీ సీఎంను కలిశానని పోచారం చెప్పారు.ఈ సారి వేం నరేందర్?రెడ్డిని పిలిచి నిధులు విడుదల అయ్యేలా చూడాలని ఆయన చెప్పారన్నారు. తర్వాత రోజు వేం నరేందర్? రెడ్డి సైతం ఫోన్? లేపలేదని పేర్కొన్నారు. 50 సార్లు ఫోన్ చేసినా ఫోన్ అటెండ్ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యూఎల్‌సీ స్థలాలపై కబ్జా కన్ను

**వివాదాస్పద భూములపైనా దృష్టి.. 800 గజాల స్థలంలో ఐదు అంతస్తుల నిర్మాణం?**

**కుత్బుల్లాపూర్, గాజులరామారం, ఆగస్టు 11 (ది క్రైమ్ న్యూస్):** గాజులరామారం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ, యూఎల్‌సీ భూములపై కబ్జా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఖాళీ స్థలాలను గుర్తించి కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వస్తున్నాయి. 329/8లో నిర్మాణం గాజులరామారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 329/8లోని స్థలం యూఎల్‌సీ పరిధిలో ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇందులో సుమారు 800 గజాల స్థలాన్ని కొందరు ఆక్రమించి ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్థలానికి సంబంధించిన పత్రాలు, నిర్మాణ అనుమతులపై అనుమానాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. రాజకీయ అండపై ఆరోపణలు నిర్మాణదారులకు కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖాళీ స్థలాల్లో ముందుగా నిర్మాణాలు చేపట్టి, అనంతరం రంగులు, స్తంభాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి వినియోగంలో ఉన్న భవనాలుగా చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. విచారణకు డిమాండ్ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారుల పర్యవేక్షణలోనే నిర్మాణాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. సర్వే నంబర్ 329/8 భూమి స్థితి, యూఎల్‌సీ వివరాలు, యాజమాన్య హక్కులు, నిర్మాణ అనుమతులపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర డెకరేషన్ విభాగ సమావేశానికి హాజరైన హన్మకొండ జిల్లా ముఖ్య నాయకులు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం డెకరేషన్ విభాగం ఆధ్వర్యంలో నేడు ఈషా గార్డెన్స్ నాగోల్ హైదరాబాదులో జరిగిన సమావేశానికి హనుమకొండ జిల్లా మేదరి సంఘం, జిల్లా డెకొరేషన్ విభాగం నుండి హాజరైన జిల్లా మేదరి సంఘం ముఖ్య నాయకులు ప్రతాపగిరి శ్రీనివాసు, జిల్లా అధ్యక్షులు, జిల్లా డెకరేషన్ విభాగ అధ్యక్షులు చిలివేరు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి శేర్ల దిలీప్ కుమార్ కోశాధికారి వలిపిరెడ్డి శ్రీనివాస్, సహాయ కోశాధికారి దీకొండ నవీన్,ప్రచార కార్యదర్శి దీకొండ రమేష్ ఉపాధ్యక్షులు మస్న రమేష్ ముఖ్య సలహాదారులు బొమ్మిడి రమేష్ సహాయ కార్యదర్శి చిలివేరు రఘుపతి కార్యవర్గ సభ్యులు రేపాలా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో బోరు తవ్వకాలు!

**అల్వాల్, ఆగస్టు 11 (ది క్రైమ్ న్యూస్):** అల్వాల్‌లోని స్ట మైకెల్ స్కూల్ సమీపంలో బోరు తవ్వకాలు చర్చనీయాంశంగా మారాయి. ఒకే ప్రాంతంలో నాలుగు బోరు బండ్లను ఏర్పాటు చేసి తవ్వకాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా వరుస సెలవులు రావడంతో ప్రభుత్వ కార్యాలయాలు మూసి ఉండటాన్ని ఆసరాగా చేసుకుని అనుమతులు లేకుండానే తవ్వకాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోరు తవ్వకాలకు సంబంధించి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు తీసుకున్నారా? లేదా? అన్నది అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఒకే ప్రాంతంలో నాలుగు బోరు బండ్లు ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు.

## అల్లాన్ని నేరుగా తినలేరా..?

అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..! అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.

## గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై పిల్లలకు తెలిసుండాలి

**- వేధింపులు ఉంటే భయపడకుండా షీ టీమ్‌కు చెప్పాలి: ఎస్ఐ లావణ్య - జెడ్పీహెచ్ఎస్‌లో షీ టీమ్ అవగాహన సదస్సు**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** బడి పిల్లలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తేడాలను ఖచ్చితంగా తెలుసుకోవాలని పెద్దపల్లి షీటీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య చెప్పారు. గోదావరిఖని అశోక్‌నగర్ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో రామగుండం సీపీ ఆదేశాల మేరకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ.. పోక్సో చట్టం, సోషల్ మీడియా జాగ్రత్తలు, సైబర్ మోసాలు, డ్రగ్స్ వల్ల వచ్చే నష్టాలపై విద్యార్థులకు వివరంగా చెప్పారు. అపరిచితులు ఎవరు వచ్చినా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా అపరిచితులు వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే షీ టీమ్ నంబర్ 6303923700కు ఫోన్‌చేసి చెప్పాలని సూచించారు. అత్యవసర సమయంలో 100/112నంబర్లకు,ఆన్‌లైన్ మోసాలు జరిగితే 1930కి కాల్ చేయాలన్నారు. ప్రయాణాల్లో భద్రత కోసం మహిళలు యాప్ వాడాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లేష్, టీచర్లు, షీటీమ్ సిబ్బంది సురేష్, మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ సొమ్ముపై సైబర్ నేరగాళ్ల కన్ను

**అధిక లాభాల ఆశ చూపితే నమ్మొద్దు: ఎస్ఐలు మారుతి, క్రాంతి**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రిటైర్డ్ ఉద్యోగులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి వలలో పడకుండా జాగ్రత్త పడాలని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఎన్‌టీపీసీ జ్యోతిక భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఎస్ఐలు మారుతి, క్రాంతి మాట్లాడుతూ.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద వచ్చిన డబ్బులను తక్కువ సమయంలో రెట్టింపు చేస్తామంటూ వచ్చే మెసేజీలను నమ్మవద్దని చెప్పారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టినా, కేవైసీ, పెన్షన్ ప్రాసెసింగ్ అంటూ ఫోన్లు చేసినా అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసం జరిగిందని గుర్తించిన వెంటనే సమయం వృథా చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మోసపోయిన మొదటి గంటలోనే ఫిర్యాదు చేస్తే పోయిన డబ్బును రికవరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సదస్సు అనంతరం ఉద్యోగులతో సైబర్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ ప్రతినిధి జోస్ స్టీఫెన్, బ్యాంకింగ్ అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంత్ నిరంకర్ మిషన్ వసతి గృహానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్పర్సన్ నాగలక్ష్మీ

**ధర్మపురి, ఆగష్టు 11, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని సంత్ నిరంకర్ బాబా మండల్ ధర్మపురి శాఖ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సద్గురు మాతాజీ సుబిక్ష దేవి వారి కృపతో నూతనంగా నిర్మించనున్న సంత్ నిరంకర్ మిషన్ వసతి గృహానికి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ సంత్ నిరంకర్ బాబా వారి బోధనలు మానవత్వం, ప్రేమ, సేవాభావం, సోదరభావాన్ని పెంపొందించేలా ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. నూతనంగా నిర్మించనున్న వసతి గృహం భక్తులకు, సభ్యులకు ఉపయోగకరంగా ఉండడంతో పాటు భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలకు వేదికగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ నిర్మాణానికి సహకరిస్తున్న సంత్ నిరంకర్‌బాబా మండల్ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్, సివిల్ ఇంజనీర్ రాజేష్, సంత్ నిరంకర్ బాబా మండల్ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఏనుగు రవీందర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నసర్లబాగ్ మండలంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే) సుమారు 30 వెహికల్స్ తోభారీకాన్వాయ్ బాన్సువాడ నియోజకవర్గంలో తన సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు, అనంతరం బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే క్యాంప్ ఆఫీస్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఏనుగు రవీందర్ రెడ్డి వీరితోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది,

# జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలి

స్పోర్ట్స్

## టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్

రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో జరిగే తొలి మ్యాచ్‌లో ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచించాడు. ధ్రువ్ జురెల్ కంటే కూడా సర్ఫరాజ్ ఖాన్‌కు స్పిన్ బౌలింగ్‌ను అలవోకగా ఆడుతాడని అభిప్రాయపడ్డాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక పర్యటన వెళ్లిన సంగతి తెలిసిందే. శనివారం(ఆగస్ట్ 15) గాలే వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే శ్రీలంకకు చేరి వామప్ మ్యాచ్ ఆడిన టీమిండియా ఈ సిరీస్ కోసం అన్ని విధాల సిద్ధమైంది. తొలి టెస్ట్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. తన తుది జట్టు అంచనాను వెల్లడించాడు. ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. 'సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ధ్రువ్ జురెల్‌కు తుది జట్టులో అవకాశం కల్పిస్తారేమో. అతను నిలకడగా రాణించనప్పటికీ.. జట్టులో భాగమని భావిస్తే మాత్రం సర్ఫరాజ్ ఖాన్‌కు నిరాశే ఎదురవుతుంది. అతను అవకాశం కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. కానీ నా అభిప్రాయం ప్రకారం ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలి. ఎందుకంటే.. ధ్రువ్ జురెల్ కంటే సర్ఫరాజ్ ఖాన్ స్పిన్ బాగా ఆడుతాడు.

సుదీర్ఘ ఫార్మాట్‌లో పిచ్ కండిషన్స్ అర్థమయ్యే కొద్దీ సర్ఫరాజ్ ఖాన్ రకరకాల షాట్స్ ఆడుతూ తనదైన శైలిలో బ్యాటింగ్‌ను కొనసాగించగలడు. ముఖ్యంగా ఉపఖండపు పిచ్‌ల్లో ఆట నాలుగో లేదా ఐదో రోజు వచ్చేసరికి పరిస్థితులు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా మారిపోతాయి. ఇలాంటి కండిషన్స్‌లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారుతుంది. అప్పుడు సర్ఫరాజ్ ఖాన్ జట్టుకు బాగా ఉపయోగపడగలడు. అతను స్వీప్, రివర్స్ స్వీప్, ఎక్స్‌ట్రా కవర్స్, బ్యాక్‌ఫుట్ ఇలా ఏ షాటైనా స్పిన్ బౌలింగ్‌లో ఆడగలడు. మరోవైపు జురెల్ ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. వామప్ మ్యాచ్‌లోనూ అతను రెండు ఇన్నింగ్స్‌ల్లో 18 పరుగులు మాత్రమే చేశాడు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. తన జట్టులో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్‌లను ఓపెనర్‌గా ఎంపిక చేసిన కైఫ్.. దేవదత్ పడిక్కల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్‌లతో పాటు సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజాలను మిడిలార్డర్ బ్యాటర్లుగా ఎంచుకున్నాడు. మానవ్ సుతార్, సారాన్ష్ జైన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుందని, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ స్పెషలిస్ట్ బౌలర్లుగా బరిలోకి దిగుతాడని అంచనా వేసాడు.

# కింగ్ కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్

## స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్

ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన స్టార్ బ్యాటర్ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, పంజాబ్ కింగ్స్ స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్ తన బ్యాక్‌యార్డ్ క్రికెట్ (పరదాల మధ్య సరదాగా ఆడే క్రికెట్) జట్టు కోసం టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీని ఓ బౌలర్‌గా సెలెక్ట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విరాట్ కోహ్లీని ప్రపంచమంతా గొప్ప బ్యాటర్‌గా భావిస్తుంటే.. మార్కస్ స్టోయినీస్ మాత్రం అతడిని బౌలర్‌గా ఎంచుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్టార్ స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో మార్కస్ స్టోయినీస్ ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. బ్యాక్‌యార్డ్ క్రికెట్లో విరాట్ కోహ్లీ వేసే పార్ట్-టైమ్ బౌలింగ్ అత్యంత విచిత్రంగా, బ్యాటర్లకు అర్థం కాని విధంగా ఉంటుందని స్టోయినీస్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ బౌలింగ్ స్టైల్ సాధారణంగా మిగతా బ్యాటర్లకు పెద్దగా పరిచయం ఉండదు కాబట్టి.. కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్‌గా ప్రత్యర్థులను బోల్తా కొట్టించగలడని స్టోయినీస్ సరదాగా వివరించాడు. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభంలో భారత్ తరపున, ఐపీఎల్ లో ఆర్సీబీ తరఫున అప్పుడప్పుడు బౌలింగ్ చేసేవాడు. విరాట్ కోహ్లీ అంతర్జాతీయంగా టీ20ల్లో 4 వికెట్లు, వన్డేల్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో మాత్రం విరాట్ కోహ్లీకి వికెట్ దక్కలేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4 వికెట్లు తీశాడు. 2016లో గుజరాత్ లయన్స్ జట్టుపై 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడం కోహ్లీ బెస్ట్ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. చివరగా విరాట్ కోహ్లీ భారత్ తరపున 2023 వన్డే ప్రపంచ కప్ లో నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ చేశాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో డచ్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ను ఔట్ చేసి దాదాపు 9 ఏళ్ల తర్వాత వన్డేల్లో వికెట్ సాధించాడు. అంతేకాకుండా తన హోమ్ టీమ్ ఢిల్లీ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 3 వికెట్లు, లిస్ట్-ఏ క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేలు, ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. రాబోయే వెస్టిండీస్ తో స్వదేశంలో జరగబోయే వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ తిరిగి భారత జట్టు తరపున మైదానంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

# పంత్‌కు అండగా మహమ్మద్ కైఫ్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అండగా నిలిచాడు. ప్రస్తుతం రిషభ్ పంత్ గడ్డు కాలం ఎదుర్కొంటున్నాడని, భారత టీ20, వన్డే జట్లలో చోటు కోల్పోయాడని తెలిపాడు. కానీ టెస్ట్‌ల్లో రిషభ్ పంత్‌కు తిరుగులేదని, శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో పంత్ రాణిస్తాడని కైఫ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. రెండేళ్ల క్రితం భారత్ తరపున చివరి అంతర్జాతీయ వైట్ బాల్ మ్యాచ్ ఆడిన రిషభ్ పంత్.. వరుసగా రెండు ఐపీఎల్ సీజన్లలో దారుణంగా విఫలమయ్యాడు. రూ.27 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్ ట్యాగ్ రిషభ్ పంత్‌పై అనవసర ఒత్తిడిని తీసుకొచ్చింది. రిషభ్ పంత్ వైఫల్యంతో లక్నో సూపర్ జెయింట్స్ రెండు సీజన్లలో పేలవ ప్రదర్శన కనబర్చింది. దాంతో ఆ జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడు. వైట్ బాల్ క్రికెట్‌లో విఫలమైనా రెడ్ బాల్ క్రికెట్‌లో పర్వాలేదనిపించాడు. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు రిషభ్ పంత్ గురించి మాట్లాడిన కైఫ్.. ఇప్పటికీ సుదీర్ఘ ఫార్మాట్‌లో అతను గొప్ప ఆటగాడేనని అభిప్రాయపడ్డాడు. అయితే తనపై నిరంతరం ప్రతికూల వార్తలు వస్తుండటం వల్ల 28 ఏళ్ల రిషభ్ పంత్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడని తెలిపాడు. అతనికి జట్టు మద్దతుగా నిలవాలని కోరాడు.'రిషభ్ పంత్‌ను ఇతర ఫార్మాట్లకు పరిగణనలోకి తీసుకోవడం లేదు. అతను వన్డేలు ఆడి చాలా రోజులు అయ్యింది. టీ20ల్లో అతని పేరును కూడా పరిశీలించడం లేదు. ఐపీఎల్‌లో కూడా అతను గడ్డు కాలం ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం అతని గాశారం ఏ మాత్రం బాలేదు. కానీ టెస్ట్ క్రికెట్‌లో నేను అతన్ని కొంచెం భిన్నంగా చూస్తాను. టెస్ట్ మ్యాచ్‌ల్లో అతను ఏం చేయగలడో పరిగణనలోకి తీసుకొని మద్దతు ఇస్తాను. భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయమైన విజయాలు అందించిన పంత్.. అప్‌కమింగ్ రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఎలా రాణిస్తాడో చూడాలనుకుంటున్నా. అతనిపై చాలా ఒత్తిడి ఉందని తెలుసు. మీడియాలో అతని పేరును సాకూలంగా ప్రస్తావించడం లేదు. అతని గురించి ప్రతికూల చర్చలే జరుగుతున్నాయి. అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డ్ సాధించిన విషయాన్ని పక్కన పెడితే.. అతని జట్టు దారుణంగా విఫలమై పాయింట్ల పట్టికలో వెనుకంజలో నిలిచింది. దాంతో జనాలు పంత్ గురించి ప్రతికూల చర్చలు చేశారు. కానీ టెస్ట్ క్రికెట్‌లో అతను ఎప్పటికీ గొప్ప ఆటగాడే.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. భారత్ తరఫున ఇప్పటి వరకు 50 టెస్ట్‌లు ఆడిన రిషభ్ పంత్ 43.37 సగటుతో 3557 పరుగులు చేశాడు. ఇందులో 19 హాఫ్ సెంచరీలతో పాటు 8 శతకాలు ఉన్నాయి.

# కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ జట్టులో ఉంటే ఆటగాళ్లందరికీ పునకాలేనని చెప్పాడు. సహచర ఆటగాళ్లపై కోహ్లీ ప్రభావం తీవ్రంగా ఉంటుందని చెప్పాడు. అతని కారణంగా చుట్టూ ఉన్న ఆటగాళ్లు కూడా మైదానంలో మరింత ఎఫెర్ట్ పెడుతారని తెలిపాడు. బ్యాటింగ్‌లోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ కోహ్లీ తోపేనని చెప్పాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి టీ దిలీప్ ఇటీవలే తప్పుకున్న సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లీ సారథ్యంలోనే 2021లో ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన టీ దిలీప్ ఐదేళ్లు సేవలందించాడు. ఇంగ్లండ్ టూర్ అనంతరం అతని కాంట్రాక్ట్‌ను పొడిగించేందుకు బీసీసీఐ నిరాకరించింది. దాంతో టీ దిలీప్‌కు ఉద్వాసన తప్పలేదు. తాజాగా జియోస్టార్ షోలో మాట్లాడిన టీ దిలీప్.. కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మ్యాచ్ ఆడుతున్నా.. ట్రైనింగ్ సెషెన్స్‌లో పాల్గొన్నా ఒకే ఇంటెంట్ చూపిస్తాడని తెలిపాడు. ట్రైనింగ్ సెషన్స్‌లో కూడా డైవ్ చేస్తూ బంతులను అడ్డుకుంటాడని దిలీప్ వెల్లడించాడు. 'విరాట్ కోహ్లీ.. ఇంటెన్సిటీ విషయంలో ఏ మాత్రం రాజీపడడు. పవర్‌ప్లేలో అతని ఆట తీరును మీరు చూసే ఉంటారు. బ్యాటర్‌గా అతను ఎలా ఉంటాడో.. కవర్ లేదా షార్ట్ మిడ్ వికెట్‌లో అతను ఫీల్డింగ్ చేసే తీరు కూడా అద్భుతంగా ఉంటుంది. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ విరాట్ కోహ్లీ చాలా చురుకుగా డైవ్స్ చేస్తూ ఫీల్డింగ్ చేశాడు. తన ఆటతీరుతో ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకొస్తాడు. కెరీర్ చివరి దశలో ఉన్నా కూడా డెత్ ఓవర్లలో మైదానం చుట్టూ పరుగెడుతాడు. సర్కిల్ బయటకు ఫీల్డింగ్ విస్తరించినప్పుడు పరుగెత్తే తొలి ఆటగాడు అతనే. జట్టు కోసం అతను చూపించే ఇంటెండ్ అమోఘం. మైదానంలో అతని ప్రవర్తన నన్ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. బంతి దగ్గరగా ఉన్నప్పుడే కాకుండా దూరంగా ఉన్నప్పుడు కూడా రియాక్ట్ అవుతుంటాడు. బంతి ఎప్పుడూ తన చేతుల్లోనే ఉండాలని కోరుకుంటాడు. విరాట్ కోహ్లీ ఆట తీరు.. ప్రాక్టీస్ సెషన్స్, మ్యాచ్‌ల్లోనూ ఒకేలా ఉంటుంది. అతనితో కలిసి ఆడుతున్నప్పుడు ఇతర ఆటగాళ్లు కూడా ప్రభావితమవుతారు. మైదానంలో మరింత ఎఫెర్ట్ పెట్టే ప్రయత్నం చేస్తారు. జట్టులో విరాట్ కోహ్లీ తీసుకువ్చే ప్రభావం అలాంటిది.'అని దిలీప్ కొనియాడాడు.

# ఐపీఎల్ ట్రేడింగ్‌లో హార్దిక్ పాండ్యా హవా..

ఐపీఎల్ ట్రేడింగ్ విండోలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా పేరు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ నుంచి పాండ్యాను తమ జట్టులోకి తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు కూడా ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు పెద్దగా చర్చలు జరగలేదట. గుజరాత్ టైటాన్స్ జట్టును మొదటి సీజన్లోనే విజేతగా, రెండో సీజన్లో రన్నరప్‌గా నిలబెట్టిన హార్దిక్ పాండ్యా, ముంబై ఇండియన్స్‌లో మాత్రం స్థిరమైన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మూడు సీజన్లలో ఒకేసారి ప్లే ఆఫ్స్ చేరాడు. కానీ ఫాస్ట్ బౌలింగ్ చేయగల ఆల్‌రౌండర్‌గా, టీమ్‌కు మంచి బ్యాలెన్స్ తెచ్చే లీడర్‌గా ఐపీఎల్‌లో అతడికి మంచి డిమాండ్ ఉంది. అందుకే ఫ్రాంచైజీలు హార్దిక్ కోసం పోటీ పడుతున్నాయి. ముంబై ఒకవేళ ట్రేడింగ్ చేసే యోచనలో ఉంటే, ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన అక్షర్ పటేల్‌తో స్వాప్ చేసుకోవచ్చనే చర్చ సాగుతోంది. అక్షర్ రాకతో మంబై స్పిన్ విభాగం బలపడటమే కాకుండా విదేశీ ఆల్‌రౌండర్లపై ఆధారపడటం తగ్గుతుంది. అయితే, తమ స్టార్ ఆల్‌రౌండర్‌కు ప్రతిఫలంగా అగ్రశ్రేణి భారతీయ బ్యాటర్ లేదా బౌలర్‌ను మాత్రమే కోరాలని ముంబై భావిస్తోంది. కేకేఆర్ ఫ్రాంచైజీ కామెరూన్ గ్రీన్‌ను ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. కానీ రాబోయే యాషెస్ సిరీస్ దృష్ట్యా అతని లభ్యతపై అనుమానాలు ఉండటంతో ముంబై సుముఖంగా లేదు. అటు సీఎస్కే విషయానికొస్తే, నూతన ఓవర్సీస్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాతే హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై నిర్ణయం తీసుకుంటామని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టం చేశారు.

# బంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్?కు ప్రాతినిధ్యం వహిస్తున్న బంగాల్? క్రికెటర్ అభిషేక్ పోరెల్‌ను కోల్‌కతా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఓ వైద్య విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన అత్యాచారం, బెదిరింపులు, దాడి తదితర ఆరోపణల కేసులో అభిషేక్ పోరెల్?ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుగ్లీ జిల్లా పరిధిలో నమోదైన ఆ కేసులో అభిషేక్ పోరెల్‌ను అరెస్ట్ చేయాలని ఇటీవల కలకత్తా హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలీసులు చర్యలు చేపట్టారు. అయితే హుగ్లీ రూరల్ ఎస్పీ కున్వర్ భూషణ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, దమ్‌దమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎమామి సిటీలో అభిషేక్ పోరెల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఆ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటకకు చెందిన ఓ వైద్య విద్యార్థిని గత జూన్‌లో హుగ్లీలోని మోగ్రా పోలీస్ స్టేషన్‌లో అభిషేక్ పోరెల్‌పై ఫిర్యాదు చేసింది. తనకు, అభిషేక్ పోరెల్‌కు సుమారు మూడు సంవత్సరాలుగా సంబంధం ఉందని ఆమె పేర్కొంది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపించింది. ఇద్దరం కలిసి విదేశాలకు కూడా వెళ్లినట్లు ఫిర్యాదులో తెలిపింది. అయితే గత ఏడాది నుంచి తమ మధ్య విభేదాలు మొదలయ్యాయని ఆమె పేర్కొంది. ఆ తర్వాత పోరెల్ తనకు దూరంగా ఉండటం ప్రారంభించాడని ఆరోపించింది. పెళ్లి చేసుకుంటానని గతంలో చెప్పినప్పటికీ ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవడానికి నిరాకరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. అభిషేక్ పోరెల్ తనపై దాడి చేశాడని, బెదిరింపులకు పాల్పడ్డాడని వైద్య విద్యార్థిని ఆరోపించింది. అంతేకాకుండా తనను కొంతకాలం నిర్బంధించి, ఆహారం కూడా ఇవ్వకుండా ఒంటరిగా ఉంచాడని ఫిర్యాదులో పేర్కొంది. ఆ కారణంగా తాను శారీరకంగా బలహీనపడటంతో పాటు సరిగ్గా నడవలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపింది. తనకు గాయాలు కావడంతో అత్యవసరంగా వైద్య చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని ఆమె ఆరోపించింది. ప్రయాణానికి సంబంధించిన ఏర్పాట్లు ఉన్నప్పటికీ గాయాల కారణంగా వైద్య సహాయం పొందాల్సి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొంది. వైద్య విద్యార్థిని ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే అభిషేక్ పోరెల్ ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ వెంటనే అతడిని అదుపులోకి తీసుకోలేకపోయారు. దీంతో బాధితురాలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ఇటీవల కేసును పరిశీలించిన కలకత్తా హైకోర్టు, ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రికెటర్‌ను అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు అభిషేక్ పోరెల్ కోసం గాలింపు చేపట్టారు. చివరకు దమ్‌దమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎమామి సిటీలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసులో అత్యాచారం, క్రిమినల్ బెదిరింపులు, దాడి, నిర్బంధం తదితర ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. తనపై వచ్చిన ఆరోపణలను అభిషేక్ పోరెల్ గతంలో ఖండించినట్లు సమాచారం.

# రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు..

## 17 రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ!

జీవిత ప్రయాణంలో ప్రతి మలుపులోనూ ఎన్నో ప్రశ్నలు మనల్ని వెంటాడుతుంటాయి. కానీ, మన ఆరోగ్యం విషయానికి వస్తే, సమాధానం మన ప్లేట్‌లోనే దాగి ఉంది! మనం తినే ప్రతి ముద్ద, మన కణాల నిర్మాణానికి పునాది వేస్తుంది. అది ఆరోగ్యాన్ని పెంచే అమృతమా, లేక వ్యాధులను ఆహ్వానించే విషమా అనేది మన చేతుల్లోనే ఉంది. శరీరానికి నిజమైన సూపర్ ఫుడ్స్ నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఎర్ర మాంసాలు , చక్కెర పానీయాలు మన దైనందిన జీవితంలో భాగమైపోయాయి. ఇవి రుచికి బాగుండొచ్చు కానీ, వీటి ప్రభావం మాత్రం భయంకరమైనది. ఈ ఆహారపు అలవాట్లు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రకృతి మనకు అద్భుతమైన రక్షణ కవచాన్ని కూడా ఇచ్చింది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు యాంటీఆక్సిడెంట్లను , కణాలను దెబ్బతినకుండా రక్షించే సమ్మేళనాలను అందిస్తాయి. ఇవి మన శరీరానికి నిజమైన సూపర్ హీరోలు! %శాశ్రీంశీ =ఝుః% తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!! చిన్నవే .. కానీ మేలులో అపారం: "ప్రతి భోజనం ఆరోగ్యం , హాని మధ్య ఒక ఎంపిక" అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో సహా జీవనశైలి మార్పుల ద్వారా 30-50% క్యాన్సర్ కేసులను నివారించవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. డ్రై ఫ్రూట్స్ వివిధ రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. డ్రై ఫ్రూట్స్... చిన్నవిగా కనిపించే ఈ ఆహార పదార్థాలు, మన ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం అపారం! జీవితకాలం పెంపు : "70 సంవత్సరాలు , అంతకంటే ఎక్కువ వయస్సు గల వారిపై జరిపిన అధ్యయనంలో ఆసక్తి విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజువారీ నట్స్ వినియోగం ఆరోగ్యకరమైన జీవితకాలంతో సంబంధం కలిగి ఉందని కనుకొన్నారు. ఈ అధ్యయనంలో 9,916 మంది పాల్గొన్నారు. వారిలో సాధారణ తీసుకోవడం లేనిది, అరుదుగా, వారానికి లేదా రోజువారీగా వర్గీకరించారు. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సేర్విన్గ్స్ నట్స్ తీసుకోవడం వల్ల మరణాలు, క్యాన్సర్ మరణాలతో పాటు అన్ని కారణాల మరణాల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు గట్టిగా చెబుతున్నారు. 17 రకాల క్యాన్సర్ల ప్రమాద ముప్పును రక్షణ: ప్రతిరోజూ గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినడం వలన రొమ్ము, పెద్దప్రేగు , క్లోమ క్యాన్సర్‌లతో సహా ఏకంగా 17 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు , ఖనిజాలు పుష్కలంగా ఉన్న బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ ఆక్సీకరణ ఒత్తిడి , మంటను తగ్గిస్తాయి. ఈ ఆక్సీకరణ ఒత్తిడి , మంటలే క్యాన్సర్ అభివృద్ధికి ప్రధాన కారకాలు.' వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, పాలీఫెనోల్‌లు ఉన్నాయి, ఇవి కణితి పెరుగుదలను నిరోధిస్తాయి. బాదం , ఎండుద్రాక్ష ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇది ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది . పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీ ఆహారంలో డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా సహజమైన, పోషక-నిండిన రక్షణగా కూడా పనిచేస్తుంది. కనుక మీ ఆహారపు అలవాట్లు అంతంత మాత్రంగా ఉన్నా, డ్రై ఫ్రూట్స్ మాత్రం మీ ఆరోగ్యానికి ఒక వరంలా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పుడే మీ ఆహారపు అలవాట్లను మార్చుకోండి, డ్రై ఫ్రూట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి.

# రాత్రి భోజనం మానేస్తే నిజంగానే బరువు తగ్గుతారా?

## ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే?

మనమందరం క్రమం తప్పకుండా మూడు పూటలా భోజనం చేస్తుంటాము. కొంతమంది ఉదయం తినడం మానేసి మధ్యాహ్నం, రాత్రుళ్ళు తింటుంటారు. అయితే ఎప్పుడైతే ఈ ఫిట్నెస్ కోచెస్ వచ్చారో, అప్పటి నుంచి చాలా మంది రాత్రుళ్ళు భోజనం మానేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు బరువు తగ్గొచ్చని చెబుతున్నారు. ఇంతకీ రాత్రుళ్ళు భోజనం మానేస్తే నిజంగానే బరువు తగ్గుతారా? ఆరోగ్య నిపుణులు దీనిపై ఏమంటున్నారు? భోజనం మానేస్తే ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. బరువు తగ్గడం: రాత్రి భోజనం మానేయడం వల్ల శరీరానికి అందే కేలరీల సంఖ్య తగ్గుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రాత్రి సమయంలో మన శారీరక శ్రమ తక్కువగా ఉంటుంది, కాబట్టి అదనపు కేలరీలు కొవ్వుగా మారే అవకాశం ఉంది. రాత్రి భోజనం మానేయడం ద్వారా ఈ ప్రక్రియను నివారించవచ్చు. "అయిదు నిమిషాల్లో సూపర్ టేస్టీ ఎగ్ బుర్జీ.. సింపుల్‌గా ఎలా చేసుకోవాలంటే?" జీర్ణక్రియ మెరుగుదల: రాత్రి భోజనం మానేయడం వల్ల జీర్ణవ్యవస్థకు విశ్రాంతి లభిస్తుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రాత్రి పూట ఆహారం తినడం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు వస్తాయి, అలాంటప్పుడు రాత్రి భోజనం మానేయడం మంచిది. "కోడిగుడ్డు ఎల్లిపాయ కారం..ఇలాంటి రుచి జన్మలో మరెక్కడా దొరకదు, ఎలా చేయాలంటే" నిద్ర నాణ్యత: రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. రాత్రి భోజనం మానేయడం లేదా తేలికపాటి భోజనం చేయడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. "అద్భుతమైన పౌష్టికాహారం ఇదే..డయాబెటిస్ ఉన్నోళ్లు కూడా తినొచ్చు,జొన్న ఖిచిడి ఎలా చేయాలంటే" పోషకాహార లోపం: రాత్రి భోజనం మానేయడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవచ్చు. దీనివల్ల బలహీనత, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆకలి మరియు అతిగా తినడం: రాత్రి భోజనం మానేయడం వల్ల మరుసటి రోజు ఉదయం ఆకలి ఎక్కువగా ఉంటుంది, ఇది అతిగా తినడానికి దారితీస్తుంది. దీనివల్ల బరువు తగ్గడానికి బదులుగా పెరిగే అవకాశం ఉంది.

# నల్ల పసుపు మీ వంటింట్లో ఉంటే ఆరోగ్యం మీ వెంటే..

## క్యాన్సర్‌తో సహా ఈ రోగాలు మాయం!

పసుపు అంటేనే ఆరోగ్యానికి మేలు చేసే దివ్య ఔషధం. అలాంటిది నల్ల పసుపు అంటే దాని ప్రయోజనాలు మరింత ఎక్కువగా ఉంటాయనడంలో సందేహం లేదు. నల్ల పసుపు (బ్లాక్ టర్మెరిక్) చూడటానికి నలుపు రంగులో ఉన్నప్పటికీ, దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. సాధారణ పసుపులో ఉండే గుణాలే కాకుండా, నల్ల పసుపులో ప్రత్యేకమైన పోషకాలు, ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నల్ల పసుపులోని పోషకాలు, ఔషధ గుణాలు: నల్ల పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కణాలను నష్టం నుండి కాపాడుతుంది. అంతేకాకుండా, ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా తగినంత మొత్తంలో లభిస్తాయి. %శాశ్రీంశీ =ఝుః% తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: నల్ల పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. నల్ల పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో ఎక్కడైనా వాపు, నొప్పి ఉన్నా, నల్ల పసుపు తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఇతర వాపు సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: నల్ల పసుపు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరమైనది. నల్ల పసుపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణలో సహాయపడుతుంది: నల్ల పసుపులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని నమ్ముతారు. ఇది ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది: నల్ల పసుపు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు, చర్మంపై ఇతర సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడానికి నల్ల పసుపు ఉపయోగపడుతుంది.

నల్ల పసుపును ఎలా ఉపయోగించాలి: నల్ల పసుపును కూరల్లో, పప్పుల్లో, ఇతర వంటకాల్లో సాధారణ పసుపులాగే ఉపయోగించవచ్చు. ఈ పొడిని పాలల్లో లేదా నీళ్లలో కలిపి తాగవచ్చు. చర్మ సమస్యల కోసం నల్ల పసుపు పేస్ట్‌ను చర్మంపై నేరుగా అప్లై చేయవచ్చు. నల్ల పసుపు క్యాప్సూల్స్ కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వాటిని వైద్య సలహా మేరకు తీసుకోవచ్చు. అయితే నల్ల పసుపు సాధారణంగా సురక్షితమైనది అయినప్పటికీ, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్య సలహా తీసుకున్న తర్వాతే ఉపయోగించడం మంచిది.

# మార్కెట్

## అల్ట్రాటెక్‌లో కేశోరాం విలీనం

ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌లో బీకే బిర్లా గ్రూపునకు చెందిన కేశోరాం సిమెంట్ విలీనమయ్యాయి. ఇందుకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వద్ద ఉన్న యూనిట్‌లో ఇందుకు సంబంధించి అధికారిక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 ఏండ్ల క్రితం ఉత్తర తెలంగాణలోని బసంత్‌నగర్‌లో బీకే బిర్లా సిమెంట్ ప్లాంట్‌ను నెలకొల్పారు. ఆతర్వాతి క్రమంలో ఇక్కడే కేశోరాం సిమెంట్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం ఈ కేశోరాం సిమెంట్‌ను ఆదిత్యా బిర్లా గ్రూపు కొనుగోలు చేయడంతో ఇకనుంచి ఈ ప్లాంట్‌లో అల్ట్రాటెక్ సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి శనివారం ఈ యూనిట్‌లో కార్మికులు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు, ఉద్యోగులతో సమావేశం ఏర్పాటుచేసి, అధికారికంగా అల్ట్రాటెక్ లోగోను ఆవిష్కరించారు.




# అమల్లోకి ట్రంప్ టారిఫ్‌లు.. మార్కెట్‌లు విలవిల..

## రిలయన్స్ సహా బ్లూ చిప్ కంపెనీలకు నష్టాలు..!

కెనడా, మెక్సికో, చైనాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెంచిన టారిఫ్ అమల్లోకి రావడంతో అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా మంగళవారం భారీగా పతనం అయ్యాయి. విదేశీ మదుపర్లు నిర్విరామంగా పెట్టుబడులు ఉపసంహరిస్తుండటంతో వరుసగా మూడోసెషన్‌లోనూ నష్టాల పాలైన బీఎస్ఈ - 50 ఇండెక్స్ సెన్సెక్స్ మంగళవారం 96 పాయింట్ల పతనంతో 73 వేల పాయింట్ల దిగువన స్థిర పడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 96.01 పాయింట్లు నష్టపోయి 72,989.93 పాయింట్ల వద్ద స్థిర పడింది. బీఎస్ఈ-30లో 18 స్టాక్స్ నష్టాలతో ముగిస్తే, 12 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 452.4 పాయింట్ల నష్టంతో 72,633.54 పాయింట్ల కనిష్టానికి పతనమైనా ట్రేడింగ్ ముగిసే సమయానికి రికవరీ సాధించింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా పదో సెషన్‌లో నష్టాలతో ముగిసింది. 36.65 పాయింట్లు పతనమై 22,082.65 పాయింట్ల వద్ద స్థిర పడింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే 22 వేల దిగువన 21,974.45 పాయింట్ల వద్ద ట్రేడయింది. అంతర్గత ట్రేడింగ్‌లో నష్టాల నుంచి రికవరీ సాధించింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి ఇండియా, టైటాన్, హిందూస్థాన్ యూనీ లివర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలతో ముగిశాయి. మరోవైపు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), జొమాటో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంకు లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్, సియోల్ నష్టాలతో ముగిస్తే, షాంఘై లాభాలతో స్థిర పడింది. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. సోమవారం అమెరికా మార్కెట్‌లు నష్టపోయాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.37శాతం పతనమై 70.64 డాలర్లు పలుకుతోంది. సోమవారం నాడు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.4,788.29 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

## విదేశీ మదుపర్ల బెంగ.. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్‌పై అమ్మకాల ఒత్తిడి..

నష్టాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు..!

నిరంతరాయంగా విదేశీ మదుపర్లు నిధులు విత్‌డ్రా చేయడంతో బ్లూ చిప్ కంపెనీలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ నష్టాలతో ముగిశాయి. వరుసగా రెండో సెషన్‌లో బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 112.16 పాయింట్లు (0.15శాతం) నష్టపోయి 73,085.94 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 73,649.72పాయింట్ల గరిష్టం నుంచి 72,784.54 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. ఇక, మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా తొమ్మిదో రోజు నష్టాలతో ముగిసింది. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి 5.40 పాయింట్ల పతనంతో 22,119.30 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 120 పాయింట్లు పతనమై 22,004.70 పాయింట్లకు పడిపోయింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి ఇండియా, యాక్సిస్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్ తదితర స్టాక్స్ నష్టపోయాయి. మరోవైపు ఆల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, లార్సెన్ అండ్ టర్బో, ఎస్బీఐ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్ లాభాలతో ముగిస్తే, షాంఘై నష్టాలతో స్థిర పడింది. సియోల్ స్టాక్ మార్కెట్‌కు సోమవారం సెలవు. యూరోపియన్ మార్కెట్లు సానుకూలంగా స్థిర పడ్డాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.58 శాతం తగ్గి 72.89 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

# ఆంధ్రప్రదేశ్

## ఇంద్రకీలాద్రిపై వరుణయాగం

### 14నుంచి 16 వరకు హోమాలు

విజయవాడ,ఆగస్ట్11 : లోకకల్యాణార్థం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం దగ్గర త్రయాహ్నిక వరుణ యాగాలు, వరుణ జపాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరిపించనుంది. ఈ మేరకు దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించనుంది. దుర్గాఘాట్, పాత యాగశాల వేదికలుగా మూడురోజుల పాటు విశేష హోమాలు, జపాలు, ఘటాభిషేకాలు జరగను న్నాయి. ఇందుకోసం దేవాలయ అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో వర్షాలు లేకపోవడంతో వరుణయాగం నిర్వహించాలని తలపెట్టారు.

## ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ కొనసాగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం

అమరావతి,ఆగస్ట్11 : ఆక్వా రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆక్వా రైతన్నలకు విద్యుత్ రాయితీ కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నదాతలకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందించనుంది. ఈ మేరకు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీపై మంగళవారం ఎనర్జీ శాఖ జీవో ఆర్టీ నంబర్– 57 జారీ చేసింది. కొత్తగా ప్రకటించిన ఆక్వా జోన్లలోని అర్హత కలిగిన అన్ని ఆక్వా ఫారాలకు రూ.1.50లకే యూనిట్ రాయితీని ఏపీ సర్కార్ కల్పించనుంది. చట్టాల కింద రిజిస్టరైన అన్ని అర్హత కలిగిన ఆక్వా ఫారాలకు కూడా రూ.1.50లకే యూనిట్ విద్యుత్‌ను ఏపీ సర్కార్ అందించనుంది. సుమారు 6,500 రిజిస్టర్డ్ ఆక్వా ఫారాలకు ఈ రాయితీ వర్తించనుంది. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ పొందే అర్హత కలిగిన ఈ ఫారాలకు కూడా రిజిస్ట్రేషన్ తేదీ నుంచి రాయితీ కల్పించనుంది. 2026 జూన్ 1వ తేదీ నుంచి రూ.1.50లకే యూనిట్ రాయితీని అమలు చేయనుంది. ఆక్వా ఉత్పత్తి వ్యయంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఏపీ సర్కార్ నిర్ణయంతో ఊరట కలిగింది. ప్రపంచ ఆక్వా ఎగుమతుల మార్కెట్‌లో పోటీ ధర, నాణ్యతతో నిలదొక్కుకునేందుకు ఈ విద్యుత్ రాయితీ అందించనుంది. ఆక్వా రైతుల వివరాలను మత్స్యశాఖ ఆఎ÷ూఅక్షఓలకు అందించనుంది. మత్స్యశాఖ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం రాయితీ విస్తరణకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డుకు తొలగిన అడ్డంకులు

### భూసేకరణపై దాఖలైన పిటిషన్లు కొట్టివేత

అమరావతి,ఆగస్ట్11 : ఏపీ రాజధాని అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు అడ్డంకులు తొలగాయి. రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్ట నిబంధనలను అనుసరించలేదని.. భూసేకరణ నోటిఫికేషన్, దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని పలువురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే భూసేకరణ చేపడుతున్నామని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విస్తృత ప్రయోజనాల దృష్ట్యా పక్రియను అడ్డుకోలేమని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ తీర్పు ఇచ్చారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని, భూసేకరణ నోటిఫికేషన్‌తో పాటు దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలువురు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## జనగణమన తరహాలో వందేమాతరం

### చట్టపరమైన రక్షణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది.÷రిత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమూహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

## శ్రీకాళహస్తి హత్య కేసును ఛేదించిన పోలీసులు

### హంతకులు నలుగురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడి

తిరుపతి,ఆగస్ట్11 : శ్రీకాళహస్తిలో సంచలనంగా మారిన హత్య కేసును తిరుపతి జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి అంతర్రాష్ట్ర నేరచరిత్ర కలిగిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఆగస్టు 2న రాత్రి 7:30 గంటల సమయంలో శ్రీకాళహస్తి పీఆర్ గేట్ ప్రాంతంలో స్వర్ణముఖి నది కట్టపై శివ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. టెక్నికల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి.. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన ముగ్గురు, పుత్తూరుకు చెందిన ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తమిళనాడు రాష్ట్రంలో గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చెన్నైకి చెందిన థొప్పై గణేశన్ గ్యాంగ్‌తో నిందితులకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. హత్యకు ఉపయోగించిన బైక్, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.

# ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక

### వైసిపి హయాంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

### పాలకొల్లు సభలో మంత్రి అచ్చన్నాయుడు

భీమవరం,ఆగస్ట్11 : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యించుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని వివరించారు. ప్రస్తుతం మన రాష్ట్రం వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తుందని చెప్పారు. 2019లో ఆవేశానికి లోనై ఓ దొంగను, ఓ దోపిడీదారుడిని, ఓ గొడ్డలి పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. గొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్ని గౌరవించి అధికారం ఇస్తే సర్వ నాశనం చేశాడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇటువంటి పార్టీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు హెచ్చరించారు. ఆక్వా రంగాన్ని నాశనం చేసిన వ్యక్తి, పరామర్శ పేరుతో రైతుల దగ్గరకు వస్తే, ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని ప్రజలను ఆయన సూటిగా ప్రశ్నించారు. జగన్ హయాంలో అక్వా ఫీడ్‌కు అవసరమైన వస్తువుల ధరలు పెరగక పోయినా.. వాటి ధరలు ఆరు సార్లు పెంచారని చెప్పారు. త్వరలో ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్ ధరలను 50 శాతం తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అదే జరిగితే అక్వా ఫీడ్ ధరలు తగ్గుతాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పాలకొల్లులో వేలాది మంది ఆక్వా రైతుల సమక్షంలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి జీవో నెం.57 విడుదల చేయడం ఒక చారిత్రాత్మక ఘట్టం అని అచ్చన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, ప్రధానమంత్రి మోడీ ఆశీస్సులతో ఆక్వా రైతులకు ఇచ్చిన కీలక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. జోన్, నాన్‌జోన్‌తో సంబంధం లేకుండా, పదెకరాల పరిమితి లేకుండా అర్హులైన ప్రతి ఆక్వా రైతుకూ యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందిస్తూ రైతుల సమక్షంలోనే జీవో విడుదల చేశాం అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఆక్వా విద్యుత్ సబ్సిడీకి కేవలం రూ.724 కోట్లు ఖర్చు చేస్తే, మన కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే విద్యుత్ సబ్సిడీ కోసం రూ.1,150 కోట్లు కేటాయించి రైతుల పట్ల మనకున్న కట్టుబాటును చాటుకుందన్నారు..2014-19 మధ్య ఆక్వా రంగంలో సాధించిన వృద్ధిని మళ్లీ పునరుద్ధరించి, సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను బ్లూ ఎకానమీలో దేశానికే ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యతను మన ప్రభుత్వం తీసుకుంటుంది. ఆగస్టు 12 నాటికి 26 నెలలు పూర్తి చేసుకుంటున్న మన కూటమి ప్రభుత్వం, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చింది. రూ.4 వేల వరకు పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల సాయం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకారులు మరియు ఆటో డ్రైవర్లకు రూ.20 వేల ఆర్థిక లబ్ధి అందిస్తూ ప్రజా సంక్షేమంలో రికార్డు సృష్టించాం అన్నారు.. గత పాలనలో వెంటిలేటర్‌పైకి వెళ్లిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్రమంగా దారిన తెస్తూ, సకాలంలో జీతాలు, పెన్షన్లు చెల్లిస్తున్నాం.అంతర్జాతీయ మార్కెట్ సవాళ్లు, అమెరికా విధించిన టారిఫ్‌లు, రొయ్యల ధరలు పడిపోవడం వంటి సంక్షోభాలు వచ్చినప్పుడు ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోలేదు. రైతులను, పారిశ్రామిక వేత్తలను నేరుగా ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర మంత్రుల ముందు కూర్చోబెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేశాం. ఆక్వా ఫీడ్ ధరలను ఇష్టానుసారంగా పెంచకుండా నియంత్రించేందుకు రైతులు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. గతంలో వైకాపా ప్రభుత్వం తొలగించిన ట్రాన్స్‌ఫార్మర్ల సబ్సిడీ భారాన్ని, విస్మరించిన ఆక్వా యూనివర్సిటీ నిర్మాణ పనులకు రూ.27 కోట్ల బకాయిలు చెల్లించి మరీ మళ్లీ గాడిలో పెడుతున్నాం. సాగునీటి రంగానికి గతంలో రూ.57 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఐదేళ్ల వైకాపా పాలనలో ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయకుండా నిర్వీర్యం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రమిస్తోంది. చేసిన మంచిని ప్రజలకు వివరించడం, ఆధారాల్లేకుండా వైకాపా చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం మన బాధ్యత. రాష్ట్ర అభివృద్ధిలో మళ్లీ ఎలాంటి వెనకడుగు వేయకుండా, ఆక్వా రంగాన్ని కాపాడి, రైతులకు అండగా నిలుస్తున్న మన పనిచేసే కూటమి ప్రభుత్వానికి ప్రజలు మరియు ఆక్వా సోదరులు పరిపూర్ణ ఆశీస్సులు అందించాలని కోరుతున్నానని మంత్రి అన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్

### అధికారులు, ఉద్యోగులు కూడా భాగస్వామ్యం కావాలి

### వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి

### వివిధ శాఖల అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్11 : ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని సీఎం సూచించారు. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్‌వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనమని తెలిపారు. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరిస్తే... ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని.. దీనికి కర్నూలులో డీఎస్సీ–2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించామని అన్నారు. జులైలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుందని చెప్పారు. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని.. వీటిని అధిగమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

### ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి

### పార్లమెంట్‌లో చర్చకు భయపడుతున్న రాహుల్

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

విశాఖపట్నం,ఆగస్ట్11 : జార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. జెఎంఎం, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు. జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసినట్లు, తమ జీవితాలను నాశనం చేయొద్దని ఉద్యోగులు కూడా ఆందోళన చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. విశాఖలో అత్యధిక స్థానాల్లో కూటమి ప్రభుత్వం గెలుస్తుందని పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

## నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

### నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదు

### కారిడార్ కింద బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే

### ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్11 : రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాల్సిందేనని,నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి,పలువురు అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అటు వైపు నిత్యం ప్రయాణించే వారికి ఏళ్ల తరబడి నరకప్రాయంగా మారిందని,అందుకోసమే 2026 దసరా నాటికి పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందేనని సమీక్షలో మంత్రి పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పూర్తి జవాబుదారిగా వ్యవహరిస్తుందనీ,ఏళ్ల తరబడి అవస్థ పడుతున్న ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రయాణం అందించేలా చేద్దామని,అందుకు అనుగుణంగా అధికారులు మనసుపెట్టాలని ప్రత్యేకంగా కోరారు. మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలనీ,రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు జరగాలనీ మంత్రి ఆదేశించారు.కారిడార్ కింద 6.25కి.మీ బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. ప్రతి పది రోజులకు ఒకసారి తాను స్వయంగా క్షేత్రస్థాయి పనుల పురోగతి సమీక్షిస్తానని.. అందుకు తగ్గట్టుగా రోజువారీ వర్క్ ప్రోగ్రెస్ అధికారులు సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ÷–రస్తుతం క్షేత్ర స్థాయిలో నడుస్తున్న పనులపై మంత్రి కూలంకషంగా చర్చించారు.. సైట్ లోని కచ్చితమైన వాస్తవ పరిస్థితులు చెప్పాలని మంత్రి అధికారులు,వర్క్ ఏజెన్సీని అడిగారు. ప్రస్తుతం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 60? మేర పనులు పూర్తయ్యాయని మరో 40శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు. ఇరువైపుల లాంచింగ్ గడ్డర్లతో పనుల్లో వేగం పెంచాలనీ మంత్రి సూచించారు. ఉప్పల్ వైపు నుండి జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు..ఇప్పటికే ఒక స్లాబ్ పూర్తయిందని,రెండో స్లాబ్ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట పనుల వల్ల,వర్షాల వల్ల నిర్మాణం పూర్తికి మరింత సమయం పట్టే అవకాశం ఉన్నదనీ నిర్మాణ సంస్థ సమీక్ష సందర్భంగా విజ్ఞప్తి చేసింది. 2026 అక్టోబర్ 31 నాటికి అందుబాటులోకి తెస్తామని ఇప్పటికే డెడ్ లైన్ పెట్టుకున్నాం..ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఆలోచించాలని మంత్రి అన్నారు. వర్క్ ఏజెన్సీ విజ్ఞప్తి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

## థాయిలాండ్ విద్యార్థులకు ఎపి సర్కార్ అండ

### మంత్రి లోకేశ్ ఆదేశాలతో సంప్రదించిన అధికారులు

అమరావతి,ఆగస్ట్11 : థాయ్‌లాండ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులతో ఏపీ భవన్ అధికారులు మాట్లాడారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు విద్యార్థుల పరిస్థితిపై అధికారులు ఆరా తీశారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సహాయంపై వివరాలు సేకరించారు. విద్యార్థుల పరిస్థితికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని థాయ్‌లాండ్ లోని భారత రాయబారికి పంపించారు. థాయ్‌లాండ్‌లో స్థానిక కరెన్సీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఏపీ భవన్ అధికారులు తెలిపారు. విద్యార్థులకు సహాయం అందేలా తక్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు సూచనలు ఇవ్వాలని భారత రాయబారిని అధికారులు కోరారు. అలాగే విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, వారిని సురక్షితంగా దేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ భవన్ అధికారులు వెల్లడించారు.

## మధుప్రసన్న మృతి కేసులో కీలక పరిణామం

### తల్లి ఫిర్యాదుతో హత్యకేసు నమోదు

రాజమహేంద్రవరం,ఆగస్ట్11 : నగరంలో శాంతినగర్‌కు చెందిన యువతి మధుప్రసన్న మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తమ కుమార్తెను దారుణంగా హత్య చేశారని ఆమె తల్లి జ్యోతి మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోటిలింగాలపేటకు చెందిన అభిలాష్ సర్జికల్ బ్లేడుతో దాడి చేసి చంపాడని అందులో పేర్కొన్నారు. మధుప్రసన్నకి జూన్ 21న మరో యువకుడితో నిశ్చితార్థం చేశాం. ఈనెల 27న వివాహం జరగాల్సి ఉంది. తననే పెళ్లి చేసుకోవాలని కొన్ని రోజులుగా అభిలాష్ వెంటపడుతున్నాడు. పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకుంటానని మధుప్రసన్న చెప్పడంతో కోపం పెంచుకున్నాడు. మాట్లాడుకుందామని మభ్యపెట్టి బైక్‌పై గామన్ బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ బ్లేడుతో దాడి చేశాడు. మధుప్రసన్న తప్పించుకునే ప్రయత్నం చేసే క్రమంలోనే యువకుడి చేతిపై గాయమైనట్లు అనుమానముంది. తమ కుమార్తెను దారుణంగా చంపిన అభిలాష్‌ను కఠినంగా శిక్షించాలి' అని జ్యోతి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు యువకుడిపై హత్య కేసు నమోదు చేశారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో పోస్టుమార్టం అనంతరం యువతి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసుపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి

### మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

సంగారెడ్డి,ఆగస్ట్11 : సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## అందాల ఆరబోతలో పోటీపడుతున్న రాశీఖన్నా

టాలీవుడ్ సుందరి రాశీ ఖన్నా అందాల ప్రదర్శనలో ఏమాత్రం తగ్గడం లేదు. రోజురోజు అంతకుమించి అనేలా దూసుకెళుతుందే తప్పితే ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం టాలీవుడ్‌ను సైడ్‌కు పెట్టి పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి పెట్టిన ఈ ముద్దుగుమ్మ అక్కడ పోటీలో నిలబడేందుకు, అవకాశాలు పట్టేయడానికి గ్లామర్ డోస్ పెంచుతూ పోతూ ఇక్కడ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెడుతోంది. వారం రోజుల క్రితం అసలు బట్టలు ఉన్నాయా లేవా అనే విధంగా బట్టలు వేసుకుని ఫొటోషూట్లు చేసిన ఈ చిన్నది.. మళ్లీ ఇప్పుడు అదే స్థాయిలో అందాల ప్రదర్శన చేసి అభిమానులకు కనులవిందు చేసింది. తాజాగా రెడ్ అవుట్ ఫిట్‌లో డ్రెస్‌ను జార విడిచి మరి అందాలను చూపిస్తూ మెస్మరైజ్ చేసింది. దీంతో అభిమానులు సినిమాలు లేకున్నా ఫర్లేదు మూడు రోజులకోసారి ఈ మాత్రం దర్శనం ఇస్తే చాలు అనేంత వరకు ఫ్యాన్స్ వెళ్లి పోయారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో సిద్దార్థ్ మల్హోత్రా తో కలిసి యోధ అనే వార్ ఓరియంటెడ్ సినిమాలో నటించగా అది త్వరలో విడుదలకు రెడీ అయింది. ఇక తెలుగులో డీజే టిల్లు స్టార్ జోన్నలగడ్డ సిద్దుతో కలిసి చేస్తున్న తెలుసుకదా అనే చిత్రం తప్పితే మరో చిత్రానికి సంతకం చేయలేదు. ఇక హిందీలో ఫర్జీ అనే వెబ్ సిరీస్ పార్ట్2 లో నటించనుంది.

## కలెక్షన్లలో కనకరాజు దూకుడు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.



## మోహన్ లాల్ కుమార్తె విస్మయ

### తుడక్కం మూవీతో అరంగేట్రం

మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ.2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ.6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.




## శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

### దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## అల్లు అర్జున్ నటనంటే ఎంతో ఇష్టం

### నటి సమంత హాట్ కామెంట్స్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించింది అగ్ర కథానాయిక సమంత. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ వీడియోలు వైరల్‌గా మారాయి. ఇటీవల ఓ కాలేజీ ఫెస్ట్‌లో పాల్గొన్న సమంతను కొందరు స్టూడెంట్స్ 'నటనలో మీకు స్ఫూర్తి ఎవరు?' అని అడిగారు. 'యాక్టింగ్‌లో నాకు అల్లు అర్జున్ స్ఫూర్తి అని సమాధానమిచ్చింది. తనతో కలిసి మరోసారి సినిమా చేయాలనుకుంటున్నా. ఎందుకంటే యాక్టింగ్ బీస్ట్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు బన్నీ' అని ఆమె అన్నారు. ప్రస్తుతం ఈ వీడియోలను బన్నీ ఫాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. గతంలోనూ ఓ సందర్భంలో సమంత ఇదే విషయాన్ని చెప్పింది. అల్లు అర్జున్ తన సూపర్ హీరో అని చెప్పింది. వీళ్లిద్దరూ కలిసి 'సన్ ఆఫ్ సత్యమూర్తి'లో నటించారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా చక్కని విజయాన్ని అందుకొంది. అలాగే సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన 'పుష్ప'లో అల్లు అర్జున్, సమంత 'ఊ అంటావా..' పాటకు స్టెప్పులేశారు. ఈ పాట పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని ఓ ఊపు ఊపింది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'పుష్ప: ది రూల్' రూపొందుతోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది. ఇందులోనూ ఓ ఐటెమ్ సాంగ్ ఉందని టాక్. అయితే ఇందులో ఆ పాటలో సమంత కనిపిస్తారా లేక వేరే హీరోయిన్ ఎవరైన కనిపిస్తార అన్నది తెలియాల్సి ఉంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com